# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

2.10.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 105 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## ఆర్ఎస్ఎస్ నినాదం

# నేషన్ ఫస్ట్

- ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు.. ఒక నిర్మాణాత్మక శక్తి
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి

04

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ



- సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం
- తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట
- ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా
- నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి

02

# బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమించాలి

- వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
- స్థానిక ఎన్నికలపై గందరగోళం తొలగించాలి: కవిత

03



# తెలంగాణకు నాలుగు విద్యాలయాలు

కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి

02







మీకు, మీ కుటుంబ సభ్యులకు

దసరా పండుగ

శుభాకాంక్షలు

"విజయదశమి సందర్భంగా పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు , ఏజెంట్లకు శుభాకాంక్షలు. గురువారం మా కార్యాలయానికి సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.


- చీఫ్ ఎడిటర్"

చెడుపై మంచి, దుష్ట శక్తులు మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ.

ఈ దసరా పండగ వేళ మీ కుటుంబ సభ్యులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, దుర్గామాత ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఉండాలని మనసారా కోరుకుంటూ..

దసరా శుభాకాంక్షలతో...

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI | వాస్తవాలే వార్తలుగా..






## స్థానిక ఎన్నికలు, జూబ్లీహిల్స్ బైపోల్‌పై

# కాంగ్రెస్ నజర్

సీఎంతో పీసీసీ చీఫ్, మంత్రి పొన్నం భేటీ ▪ అభ్యర్థుల ఎంపిక, బీసీ రిజర్వేషన్లపై చర్చ

## గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సీఎం ఆదేశం

"స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ బైపోల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తున్నది. రెండు ఎన్నికల్లో అభ్యర్థుల ఖరారుపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం సీఎంతో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, బీసీ రిజర్వేషన్ల అంశంలో కోర్టు కేసు వంటి కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థుల పేర్ల జాబితాను అక్టోబర్ 5 నాటికి పీసీసీకి పంపించాలని మంత్రులు, డీసీసీ అధ్యక్షులకు మంగళవారం సీఎం ఆదేశించారు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన భేటీలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు కేసు, తాజా పరిస్థితులపై అనుసరించాల్సిన వ్యూహాలపై సీఎం దిశానిర్దేశం చేసినట్లు సమాచారం."

**హైదరాబాద్, అక్టోబర్ 1:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది.

మిగతా 2 లో



02

# ఖర్గేకు అస్వస్థత

ఆస్పత్రిలో చేరిక.. నిలకడగా ఆరోగ్యం

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

3శాతం డీఏ పెంపునకు కేబినెట్ ఆమోదం

వివరాలు 2వ పేజీలో

## ఫీజు రీయింబర్స్‌మెంట్

# వ్యవహారం

వివరాలు 2వ పేజీలో



## మరోమారు కాలేజీల బంద్‌కు యాజమాన్యాల యత్నం

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం

02



## ఆత్మహత్యల తెలంగాణను అన్నపూర్ణగా మార్చింది

# కేసీఆర్

- కేసీఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి
- జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు
- ఎక్స్ వేదికగా హరీష్ రావు వెల్లడి

03



## ఆహారం కోసం వెళితే

# లైంగిక దాడులు

- గాజాలో దయనీయ పరిస్థితులు

04



# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

**ఆస్పత్రిలో చేరిక..నిలకడగా ఆరోగ్యం**

**బెంగళూరు, అక్టోబర్ 1:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే (83) స్వల్ప అస్వస్థతతో బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆసుపత్రిలో బుధవారం చేరారు. ఆయన గుండెకు పేస్‌మేకర్ అమర్చాలని వైద్యులు సూచించారని ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. తన తండ్రి ఆరోగ్యం నిలకడగా ఉందని సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో తెలిపారు. 'ఖర్గేకు జ్వరం, కాలు నొప్పి కారణంగా మంగళవారం నాడు ఆసుపత్రిలో చేర్చాం. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆందోళన పడాల్సిన పని లేదు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు' అని కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. ఖర్గే ఇటీవల పాట్నాలో జరిగిన సీడబ్ల్యూసీలో పాల్గొన్నారు. మంగళవారం బెంగళూరులో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు, ఉత్తర కర్ణాటకలో భారీ వరదలు, పంట నష్టం బాధితులను ఆదుకోవాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర సాయానికి లేఖ రాస్తానని కూడా చెప్పారు. ఈ క్రమంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఖర్గేను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పరామర్శించారు. గురువారం నాడు ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

**3శాతం డిఎ పెంపునకు కేబినేట్ ఆమోదం**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 1 :** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (అం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ధి పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

# తెలంగాణకు నాలుగు విద్యాలయాలు

**కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు తోడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్టిక్ట్), ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లా – జగిత్యాల రూరల్ మండలం చెల్గల, వనపర్తి జిల్లా – నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ నాలుగు విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లో.. నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకం కానున్నాయని కిషన్ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.గత రెండేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నాణ్యమైన సెకండరీ విద్యను అందించేందుకు రూ.400 కోట్లతో 832 పీఎం–శ్రీ స్కూల్స్‌ను మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా పీఎం శ్రీ స్కూల్స్ కోసం ఎక్కువ కేటాయింపులు అందుకున్న రాష్ట్రం తెలంగాణనే కావడం విశేషమన్నారు. సమగ్రశిక్షా అభియాన్ కింద గత రెండేళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.2వేల కోట్లు కేటాయించిందని వివరించారు. దాదాపు రూ.వెయ్యి కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవహారం

**మరోమారు కాలేజీల బంద్‌కు యాజమాన్యాల యత్నం**



**హైదరాబాద్, అక్టోబర్ 1:** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే విద్యా సంస్థలు బంద్‌పై కాలేజీ యాజమాన్యాలు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. ఇటీవల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు కాలేజీల యాజమాన్యాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బంద్ విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలలో కాలేజీల యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా వరకు పెండింగ్‌లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అయితే డిప్యూటీ సీఎం ప్రకటన చేసి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా బిల్లులను విడుదల చేయలేదు.పెండింగ్ బకాయిలు ప్రస్తుతం ఇచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలకు స్పష్టం చేసినట్టు సమాచారం. దాంతో భవిష్యత్ కార్యాచరణకు ప్రైవేట్ ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు సిద్ధం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఫెడరేషన్ అఫ్ అసోసియేషన్స్ అఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరిగింది. కాలేజీలు బంద్ చేయాలనే మెజారిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారంట. దసరా తర్వాత విద్యా సంస్థలు తెరవొద్దనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నాయని తెలుస్తోంది. యాజమాన్య సంఘాలు తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్న తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు


మొదటి పేజీ తరువాయి




ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

**దసరా తర్వాత బీసీ సభ**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో ఎన్నికల్లో పైచేయి సాధించేందుకు హస్తం పార్టీ ప్రణాళికలు రచిస్తున్నది. ఇందులో భాగంగా దసరా తర్వాత బీసీ గర్జన సభ నిర్వహణకు ప్లాన్ చేస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన దృష్టా త్వరలోనే బీసీ సంఘాల నేతలతో పీసీసీ చీఫ్ సమావేశం కాబోతున్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ కమిట్‌మెంట్‌ను వారికి వివరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే ఈ నెల 8న రిజర్వేషన్లపై హైకోర్టు నిర్ణయం నేపథ్యంలో ప్రభుత్వానికి బీసీ సంఘాల మద్దతు కూడగట్టుకునేలా బీసీ సంఘాలను మోటివేట్ చేయబోతున్నట్లు సమాచారం.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

**నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్**



**హైదరాబాద్, అక్టోబర్ 1:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

**ఎక్స్ వేదికగా కేటీఆర్ వెల్లడి**



**హైదారబాద్, అక్టోబర్ 1:** తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.



# నేడు మద్యం, మాంసం దుకాణాల బంద్

**ఒకరోజు ముందే మద్యం దుకాణాల ముందు క్యూ**

**హైదరాబాద్, అక్టోబర్ 1:** తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగగాంధీ జయంతి రోజే వచ్చింది. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే ఈ సమస్యకు ముందే మేల్కొన్న జనం బుధవారమే మద్యం షాపుల ముందు బారులు తీరారు. 2న హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. మంగళవారం ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. బుధవారం రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

**పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం**

న్యూఢిల్లీ, అక్టోబర్ 1: పాక్ ఆక్రమిత కశ్మీర్ లో జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. పాక్ బలగాలు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మరో ఇద్దరు చనిపోయారు. దీంతో పదిమంది మృత్యువాతపడ్డారు. దీంతో ప్రభుత్వంపై ఆందోళనకారులు విరుచుకుపడ్డారు. పాక్ తీరును ఎండగట్టారు. బాఘ్, ముజఫరాబాద్, మిర్‌పుర్ ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగ దొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ షటర్–డౌన్.. వీల్–జామ్ పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి. ఈ ఉదయం ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. తమను అడ్డుకునేందుకు బ్రిడ్జిలపై ఉంచిన షిప్పింగ్ కంటైనర్లను నదిలోకి నెట్టేశారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిగాయి. ప్రస్తుత నిరసనలు ప్లాన్ ఏ అని, ఇంకా తమ వద్ద వేరే ప్లాన్లు ఉన్నాయని వారు పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.





నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 2 అక్టోబర్ 2025 | కరీంనగర్ | 3

# బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమించాలి

- వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
- స్థానిక ఎన్నికలపై గందరగోళం తొలగించాలి
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, అక్టోబర్ 1:** బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం

# అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్

- కేసీఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి
- జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు
- ఎక్స్ వేదికగా హరీష్ రావు వెల్లడి

**హైదారబాద్, అక్టోబర్ 1:** కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం..తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామ లమై.. కేసీఆర్ పాలనలో



విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# 2028లో అధికారంలోకి వస్తాం

- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం
- బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్



**కరీంనగర్, అక్టోబర్ 1:** కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

## చితాభస్మం కలిపేందుకు వెళుతున్న వారు దుర్మరణం



**లక్నో,అక్టోబర్ 1 :** పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం మేరకు.. ముజఫర్‌నగర్‌లోని టిటావి ప్రాంతంలోని పానిపట్-ఖాతిమా రహదారిపై ఉన్న ధాబా వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబం కర్నాల్ నుంచి హరిద్వార్‌కు వెళుతోంది. చితాభస్మ నిమజ్జనం కోసం హరిద్వార్‌కు వెళుతున్న హర్యానా కర్నాల్ జిల్లాలోని ఫరీద్‌పూర్‌కు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ముజఫర్‌నగర్‌లోని పానిపట్-ఖాతిమా హైవేలోని బాగ్రా బైపాస్‌లోని ధాబా వద్ద ఆపి ఉంచిన ట్రక్కును కారు వెనుకకు ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబ పెద్ద ఇటీవల మరణించడంతో.. అతని కొడుకుతో పాటు ఇతర కుటుంబీకులు చితాభస్మాన్ని హరిద్వార్‌లోని గంగానదిలో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కారు ప్రమాదానికి గురైంది. గాయాలతో ఓ వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలివ్వరా

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఆర్ఎస్పీ

**హైదారబాద్, అక్టోబర్ 1:** కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కన్నెర్ర జేశారు. పలు ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక అవస్థలు పడుతున్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. గత ఐదు నెలల నుండి సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగస్తులకు జీతాలు రాలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా రాలేదని ధ్వజమెత్తారు. ఈ దసరాకు వాళ్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?బంధువులు ఇంటికొస్తే ఏం పెట్టాలె వాళ్లకు? అని సర్కార్‌ను ఆర్ఎస్పీ నిలదీశారు. కేవలం మీరు, మీ దగ్గరున్న బడా కాంట్రాక్టర్లు మాత్రమే మొబిలైజేషన్ అడ్వాన్సు తీసుకొని ఆనందంగా ఉంటే చాలా సీఎం రేవంత్ రెడ్డి గారు? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

## సంతాపం తెలిపిన కేటీఆర్



**హైదారబాద్, అక్టోబర్ 1 :** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.


# సిఎస్‌తో డిజిపి మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్, అక్టోబర్ 1:** నూతనంగా డిజిపిగా శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావును మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా, ఇంటలిజెన్స్ విభాగం అడిషనల్ డీ.జీగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కూడా సి.ఎస్ రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు.

# 3న అలయ్ బలయ్ కార్యక్రమం

## ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం



**హైదరాబాద్, అక్టోబర్ 1:** దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...




# నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

- దేశ సేవలో ఎప్పుడూ ముందే
- ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు.. ఒక నిర్మాణాత్మక శక్తి
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి




**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 :** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్య్ర పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్య్రం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

## సంపాదకీయం



# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం!

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా చెప్పుకోవాలి.

# ఆహారం కోసం వెళితే లైంగిక దాడులు

## గాజాలో దయనీయ పరిస్థితులు



**గాజా, అక్టోబర్ 1:** ఇజ్రాయెల్-హమాస్మధ్య నలిగిపోతున్న గాజా ప్రజలు అత్యంత దయనీయపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. నిలువనీడ లేక తినడానికి తిండి దొరక్క మానవతాసహాయంపై ఆధారపడి బతుకీడ్చుతున్నారు. తమ పిల్లలకింత తిండిపెట్టాలని ఆరాటపడుతూ ఏదైనా ఉపాధి దొరుకుతుందేమోనని చూసే మహిళలకు మాత్రం దారుణ పరిస్థితులు ఎదురవుతున్నాయి. వారు లైంగిక దోపిడీకి గురవుతున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. యుద్ధ పరిస్థితుల్లో ఆహారం కోసం నానా అగచాట్లుపడాల్సి వస్తోంది. ఇదే అదనుగా కొందరు మహిళలను లొంగదీసుకుంటున్నారని తెలుస్తోంది. ఉపాధి పేరుతో తీసుకుని వెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలా ఆరుగురు మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆహారం, డబ్బు, ఉపాధి పేరిట వారు తమను లొంగదీసుకున్నారని చెప్పారు. కొంతమంది పెళ్లిపేరిట మాయమాటలు చెప్పారన్నారు.కల్లోలిత ప్రాంతాల్లో మహిళలు ఇలాంటి దుర్భరపరిస్థితులు ఎదుర్కోవడం కొత్తేంకాదని మానవతా సహాయం అందించే బృందాలు, మానవహక్కుల కార్యకర్తలు పేర్కొన్నారు. ఇలాంటి మానవతా సంక్షోభాలు ప్రజలను దుర్బలంగా మారుస్తాయని, వాటి పర్యవసానాల్లో లైంగిక హింస పెరగడం ఒకటని హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రతినిధి ఆందోళన వ్యక్తంచేశారు. ఇక గాజా మహిళలు, బాలికల దయనీయ పరిస్థితిని వెల్లడించడానికి మాటలు కూడా రావడంలేదని విచారం వ్యక్తంచేశారు. సహాయం పొందేందుకు లైంగిక దోపిడీ గురైన మహిళలకు తాము చికిత్స అందించినట్లు పాలస్తీనాకు చెందిన సైకాలజిస్టులు వెల్లడించారు. వారిలో కొందరు గర్భం దాల్చారని చెప్పారు. ఇలాంటి ఘటనల గురించి తమకు తెలుసని ఐరాస సంస్థలలో కలిసి పనిచేస్తోన్న మానవ హక్కుల సంస్థలు అంగీకరించడం గమనార్హం.



# గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

## తాజాగా 30మంది పాలస్తీనియన్ల దుర్మరణం

**గాజా, అక్టోబర్ 1:** గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో 30 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే? బుధవారం ఉదయం గాజా నగరానికి తూర్పున ఉన్న జీ టౌన్‌లో అల్ ఫలు స్కూల్‌పై క్షిపణి దాడికి పాల్పడింది. ఈ స్కూల్లోనే వందలాది మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్షిపణి దాడిలో 34 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అలాగే గాజా నగరానికి తూర్పున ఉన్న దరాజ్ పరిసరాల్లోని ఒక ఇంటిపై ఇజ్రాయిల్ సైన్యం బాంబు దాడికి పాల్పడంతో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, అక్టోబర్ 7 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకూ ఎన్నో భవనాలు, పాఠశాలలు బాంబుల దాడికి కూలిపోయాయి.

# ఆర్బీఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

- గతానికి భిన్నంగా యధాతథంగా రెపోరేటు
- జీఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు
- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి

**ముంబయి, అక్టోబర్ 1:** ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యథాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరుసగా రెండోసారి రెపోరేట్‌ను 5.5 శాతం వద్దే కొనసాగించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. కాగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని తెలిపింది. దాంతో కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని పేర్కొన్న సంగతి తెలిసిందే. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ, ఇతర సంస్కరణలు దేశ ఆర్థికవృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్బీఐ సవరించిందన్నారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుంకాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందన్నారు. దేశంలోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవసరమన్నారు. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన




రేటును ఏర్పాటు చేయాలని సూచించింది..అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యంలో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది.



# అర్ధరాత్రి అధికారులపై ఖద్దర్ చొక్కాల 'హల్ చల్'!?

- కోరుట్ల శివారులో 'అక్రమ ఇసుక రవాణా' వాహనాల పట్టివేత?
- అడ్డుకున్న రెవెన్యూ అధికారులను 'పీకనొక్కిన' ఇసుక రవాణాదారులు?
- నెలకు 50 వేలు తీసుకుంటున్నరు.. మా వాహనాలనే ఆపుతరా?
- దాడి చేసిన వారినుంచి తప్పించుకుని 'పోలీసులకు సమాచారం'
- ఒక వాహనం పట్టివేత • ఫిర్యాదు చేయని 'ఆర్ఐ-వీఆర్ఏ'లు?
- కోరుట్లలో కలకలం రేపిన 'తెల్ల చొక్కాల' దౌర్జన్యం

**కోరుట్ల పరిసర ప్రాంతాల్లో 'ఇసుకాసురుల' ఇష్టారాజ్యం నడుస్తోంది.! అర్ధరాత్రి.. అపరాత్రి అన్నతేడా లేకుండా విచ్చలవిడిగా 'ఇసుక'ను ట్రాక్టర్లు.. టిప్పర్లు.. లారీలలో అక్రమ రవాణా చేస్తూ 'అడ్డగోలు'గా సంపాదనకు ఎగబడ్డారు. మైనింగ్.. రవాణా.. రెవెన్యూ అధికారులను.. పోలీసులను.. మేనేజ్ చేసుకుంటూ 'అడ్డూ-అదుపూ' లేకుండా ఇసుకను తరలించుకువెళుతున్నారు. అయితే.! కోరుట్ల లో జరిగిన తాజా సంఘటన ఒకటి పట్టణంలో కలకలం రేపింది.!**

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):



### ఇంతకూ ఏం జరిగిందటంటే.!?

కోరుట్ల శివారులో..నాగులపేట కమాన్ వద్ద అర్ధరాత్రి 'అక్రమంగా' తరలించుకు వెళుతున్న 'ఇసుక టిప్పర్'ను కోరుట్ల 'ఆర్ఐ-విఆర్ఏ'లిద్దరు అడ్డుకున్నారు.దీంతో టిప్పర్ పైనున్న వ్యక్తులు వెంటనే తమ యజమానులకు ఫోన్ కాల్ చేయడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

### వాహనానికి ఒత్తి-పీకనొక్కి

'ఏం రా..బలిసిందా.?..నెలనెలా రూ.50 వేలు దొబ్బుతలేరా.? మళ్లీ మా వాహనాలనే ఆపుతరా.? నీకెంత ధైర్యం.! ఎవడ్రా మిమ్మల్ని పట్టుకోమని చెప్పిందీ.? రేపు మీ సంగతీ..వాని సంగతీ మా నాయకుడికి చెప్పి ..మీ తాట తీయిస్తాం..' అంటూ కోపోద్రికులై 'ఆర్ఐ-విఆర్ఏ'ల గొంతుపట్టుకుని..టిప్పర్ కు ఒత్తినట్టు సమాచారం.కొద్దిసేపు 'ఆ-వచ్చిన 4 గురు తెల్లచొక్కాల' దాడి నుంచి తప్పించుకుని పారిపోయినట్టు తెలిసింది.! వెళుతూ వెళుతూ..సదరు క్షతగాత్రులు కోరుట్ల పోలీసులకు సమాచారం అందించినట్టు తెలిసింది.

### పోలీసుల ఎంట్రీ-వాహనం డిపోకు తరలింపు

సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కూడా వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఇసుకతో వెళుతున్న టిప్పర్ ను స్వాధీనం చేసుకుని కోరుట్ల ఆర్టీసీ డిపోకు తరలించినట్లు తెలుస్తోంది.


### బాధితులు ఫిర్యాదు చేయలేదెందుకో.?

అర్ధరాత్రి అధికారులపై 'అక్రమార్కులు' దాడి చేసిన విషయం పొద్దున కోరుట్లలో కలకలం రేపింది.'ఆ-నాలుగు తెల్ల చొక్కాల' వారు 'అధికార పార్టీ'కి చెందిన వారేనని ప్రచారం జరుగుతోంది.? అందులో ఒకరు 'ఇసుక దందా'లో 'కీ'రోల్ పోషిస్తారని..మరొకరు 'పేకాట' నిర్వాహకుడిగా చెలామణి అవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.? మరో ఇద్దరు వీరికి సన్నిహితంగా ఉంటూనే..అధికారపార్టీకి అనుబంధంగా ఉంటూ 'ఫ్లెక్సీ'ల్లోనూ 'ఖద్దరు నాయకులు'గా వెలుగొందుతుంటారని అడ్డాల వద్ద ముచ్చటించుకుంటున్నారు.

### అడ్డుకుంటున్న వారి సంగతి అంతే.!

ఇసుక అక్రమ రవాణా చేయొద్దని.. స్వయానా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎన్నిసార్లు హెచ్చరించినా.. కోరుట్ల ప్రాంతంలో ఎవ్వరూ 'చెవికెక్కించుకోరు'.! ఫోటోలు తీసిన వారిపై 'బెదిరింపులు'.. వీలైతే 'కత్తిపోట్లు'..లేదా.. ట్రాక్టర్ తో ఢీకొట్టి 'రోడ్డు ప్రమాదం'లా చిత్రీకరించడం.. ఇప్పుడు 'రెవెన్యూ అధికారుల'పై అటాక్ ల వంటివి ఇక్కడ సర్వసాధారణం అయిపోయింది.కారణం ..ఎవరికి వారే 'ఇష్టారీతిన' దొరికిన వాడిని దొరికినట్టు 'వసూలు' చేసుకుంటుండడం ..'అక్రమార్కు'లకు అలుసుగా మారిందంటున్నారు. ఇటీవలే జగిత్యాలలో 'ఇసుక బజార్'ను మంత్రి ప్రారంభించినప్పటికీ..ఈ 'ఇసుక మాఫియా' వారినే ఆశ్రయించడం వెనుక 'వీరిపై ఆధారపడి-లంచాలు' మెక్కుతున్న వారే ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నరని స్పష్టంగా తెలిసిపోతోంది.! మరి 'అక్రమార్కుల' చేత దాడికి గురైన 'అధికారులు' పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు.? అంటే .? దాడి సమయంలో 'రెవెన్యూ అధికారులు' నెలనెలా రూ.50 వేలు వీరు తీసుకుంటున్నదీ..వారు వీరికి ఇస్తున్నది నిజమేనా.? దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నరన్న సామెతను నిజం చేస్తున్నట్టేనా.? 'అధికారపార్టీ' నేతల మెప్పు పొందేందుకు 'ఫ్లెక్సీ'ల్లో ఫోటోలు వేయిస్తూ..అన్ని శాఖల అధికారులకు 'అడిగినంత' సమర్పిస్తూ..ఇసుకను యథేచ్ఛగా దోచుకుపోయేందుకు 'మార్గం' వేసుకున్నట్టేనా.? ఇవన్నీ నిజాలైతే..మరి 'దాడులెందుకు'.? వీరు 'అడ్డుకునుడెందుకు'.? ఎవరిది నిజం.? అధికారులదా.? లేక అధికారపార్టీ పేరిట ఇసుకాసురులదా.?ని కోరుట్లలో ఈ ఘటనానంతరం అందరినీ 'తొలుస్తున్న ప్రశ్నలు'.!!





# కొత్తపల్లి జడ్పీటీసీ బరిలో బోనాల అశోక్

### సీనియర్ కార్యకర్తగా, యువ నాయకుడిగా, న్యాయవాదిగా మండలవాసులకు సుపరిచుతుడు

### కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టితో అశోక్‌కు ప్రత్యేక స్థానం

**నేటి సాక్షి, కరీంనగర్:** త్వరలో జరుగనున్న జడ్పీటీసీ ఎన్నికల్లో కొత్తపల్లి స్థానానికి కాంగ్రెస్ నుంచి బోనాల అశోక్ పోటీలో ఉండనున్నట్టు పలువురు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మండలంలోని ఎలగందుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తగా, యువ నాయకుడిగా, న్యాయవాదిగా బోనాల అశోక్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పించినట్లయితే అశోక్ పేరును టికెట్ కేటాయింపులో ప్రముఖ జాబితాలో చేర్చే అవకాశం ఉంది. పార్టీ పరంగా చేపడుతున్న కార్యక్రమాలలో అశోక్ చురుగ్గా పాల్గొంటున్న విషయాలు పార్టీ అధిష్టానం పెద్దల దృష్టిలో ఉన్నట్లు మండలంలోని పలువురు కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. గతం నుండి కాంగ్రెస్ పార్టీ పార్టీతో, అనుబంధ సంఘాల నాయకులతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండడం అశోక్ కి కలిసొచ్చే అవకాశంగా ఉంటుందని కార్యకర్తలు చెప్తున్నారు. మండలంలో అజాతశత్రువుగా, నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీకి పని చేసే క్రమశిక్షణ కార్యకర్తగా అశోక్ గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం తపిస్తుంటారని గ్రామాల అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తారని పార్టీ కార్యకర్తలు చెప్పారు. దశాబ్ద కాలం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వీరాభిమానిగా కూడా అశోక్ కు ప్రత్యేకమైన ముద్ర ఉ%శీ%ది. కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి మండల జడ్పిటిసి టికెట్ రేసులో బోనాల అశోక్ కు కేటాయించేందుకు అధిష్టానం కొంత సానుకూలంగా ఉంటుందనే ఆశాభవాన్ని మండల కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లిబుచ్చుతున్నారు. ఈ సందర్భంగా బోనాల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరంగా తాను చేసిన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని తనకు టికెట్ కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చూపులో తాను ఉండడం చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ యువతకు అవకాశం కల్పిస్తుందని ఆ కోటలోనే తనకు జడ్పీటీసీ టికెట్ వస్తుందని ఆశాభావాన్ని అశోక్ వ్యక్తపరిచారు. కాంగ్రెస్ అధిష్టానం చూపు కూడా బోనాల అశోక్ వైపు ఉన్నట్లు విశ్వసనియ సమాచారం.

# శాతవాహన డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షల ఫలితాల విడుదల

**నేటి సాక్షి, కరీంనగర్:** డిగ్రీ ఆఖరు సంవత్సరములో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులకు నిర్వహించిన ఇన్‌స్టంట్ పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేసినట్టుగా పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు http://results.satavahana.in/Result/GetGrade/qpVgMFjUnbk%3d% లేదా www.satavahana.ac.inను సందర్శించాలని చెప్పారు.






# డీఎస్పీగా ఎంపికైన మహేశ్వరికి కరీంనగర్ సీపీ సన్మానం

**నేటి సాక్షి, కరీంనగర్:** ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికైన మానకొండూరు మండల కేంద్రానికి చెందిన మొదుంపల్లి మహేశ్వరి(29)ని బుధవారం తన కార్యాలయంలో సీపీ గౌష్ ఆలం అభినందించారు. శాలువాతో సత్కరించారు. ఆమె అంకితభావం, కృషిని ప్రశంసించారు. ఉన్నతమైన పోలీస్ అధికారిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు. మహేశ్వరి వెంట ఆమె తల్లి శంకరమ్మతో పాటు శేఖర్, శివలింగం, కనకం శ్రీనివాస్, రాజేందర్ ఉన్నారు.

# ఇన్‌చార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్



**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లా ఇన్‌చార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ హరితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.

# ప్రభుత్వ దవాఖానలో స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం




**నేటి సాక్షి, కరీంనగర్:** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్వచ్ఛంద రక్తదాతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో దాదాపు 30కి పైగా యూనిట్లు వచ్చాయి. రక్తదాతలు, క్యాంపు ఆర్గనైజర్లను దవాఖాన సూపరింటెండెంట్‌డాక్టర్‌జీ వీరారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్‌ఉషారాణి, డాక్టర్‌ఉదయ్‌ఆదిత్య, డాక్టర్‌నవీనా, డాక్టర్‌సుధాకర్, సురేందర్, బ్లడ్ బ్యాంక్‌సెంటర్‌సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

**నేటి సాక్షి, కరీంనగర్:** విజయదశమి పర్వదినం సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# నర్సరీలోని మొక్కలను సంరక్షించాలి

కలెక్టర్ పమేలా సత్పతి



**నేటి సాక్షి, కరీంనగర్:** నర్సరీలో పెరుగుతున్న మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం నగరపాలిక ఆధ్వర్యంలో ఎల్ఎండీ సమీపంలో ఏర్పాటు చేసిన నర్సరీని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. మొక్కలు ఎండిపోకుండా నీటిని అందిస్తూ ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నర్సరీ లో పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి శుభ్రం చేయాలన్నారు. మున్సిపల్ వాహనాలు నిలుపుదల కోసం కోటి రూపాయలతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసేందుకు హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.. మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ కు పలు సూచనలు చేశారు.

### వాహనాలకు పూజ

విజయదశమి పండుగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీలో సబ్ స్టేషన్ వద్ద మున్సిపల్ రేకుల షెడ్డులో మున్సిపల్ వాహనాలకు పూజ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.. అర్చకుల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్,మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినికిడి లోపిస్తే





**వినికిడి పరికరం వాడకాన్ని చిన్నతనంగా భావించి దాని జోలికి వెళ్లని వాళ్లుంటారు. వినికిడి లోపం ఉన్నా ఆ విషయాన్ని ఒప్పుకోడానికి తటపటాయించే వాళ్లుంటారు. 'వినికిడి పూర్తిగా పోయినప్పుడు ఆలోచిద్దాంలే!' అనుకుంటూ హియరింగ్ ఎయిడ్స్ వాడకానికి దూరంగా ఉండిపోయే వాళ్లుంటారు. కానీ వీటిని వాడకపోవడం వల్ల, దాన్ని ఉపయోగించుకునే సామర్థ్యం క్రమేపీ తగ్గిపోయి, వినికిడిని పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందంటున్నారు**

వైద్యులు వినికిడి లోపం జీవితంలో ఎప్పుడైనా తలెత్తవచ్చు. పుట్టుకతోనే ఈ లోపం ఉండొచ్చు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు, కొన్ని రకాల మందులు, పైబడే వయసు, పెద్ద శబ్దాలకు బహిర్గతమవడం వల్ల కూడా వినికిడి లోపం తలెత్తవచ్చు.

వృద్ధాప్యం: పైబడే వయసులో కంటిచూపు తగ్గినట్టే, 50 ఏళ్లు పైబడిన తర్వాత వినికిడి శక్తి కూడా తగ్గుముఖం పడుతుంది. ఈ సమస్య వంశపారంపర్యంగా కూడా సంక్రమిస్తుంది. అయితే, సాధారణంగా వినికిడి శక్తి తగ్గడం మొదలుపెట్టినప్పుడు పైబడే వయసులో ఇదంతా మామూలే అనుకుంటూ హియరింగ్ ఎయిడ్ వాడకాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. కానీ హియరింగ్ ఎయిడ్ వాడకంతో కోల్పోయిన వినికిడి శక్తిని తిరిగి తీసుకురాలేకపోయినప్పటికీ, వినికిడి పరికరాన్ని ఉపయోగించుకునే సామర్థ్యం తగ్గకుండా ఉంటుంది. కాబట్టి సమస్యను గుర్తించిన వెంటనే హియరింగ్ ఎయిడ్‌ను వాడుకోవడం మొదలుపెట్టాలి. మరీ ముఖ్యంగా వినికిడి శక్తి లోపించడం వల్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిని, నలుగురిలో కలవలేక, మానసిక కుంగుబాటుకు లోనై, ఒంటరిగా గదికే పరిమితమైపోతూ ఉంటారు. దాంతో జీవన నాణ్యత కూడా దెబ్బ తింటుంది. కాబట్టి ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకూడదు.

పుట్టుకతోనే: పుట్టుకతోనే సంక్రమించే జన్యుపరమైన వ్యాధుల్లో వినికిడి లోపం కూడా ఒకటి. మేనరికం వివాహాల్లో పుట్టిన పిల్లల్లో ఈ సమస్య సహజం.

వ్యాధులు: మలేరియా, టైఫాయిడ్ లాంటి వైరల్ జ్వరాలు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు వినికిడికి సంబంధించిన నాడిని దెబ్బతీస్తాయి.

మందులు: జెంటామైసిన్, అమికాసిన్ లాంటి ఆటోటాక్సిక్ మందులు, కీమోథెరపీ మందులు, మలేరియా మందుల వాడకం వల్ల కూడా లోపలి చెవి దెబ్బతిని వినికిడి శక్తి తగ్గవచ్చు.

### పిల్లల్లో వినికిడి లోపం

మేనరికం వివాహాల వల్ల లేదా ఇతరత్రా జన్యు సమస్యల వల్ల కొందరు పిల్లలు పుట్టుకతోనే వినికిడి సమస్యను వెంట తెచ్చుకుంటారు. ఇలాంటి సందర్భాల్లో పసికందులు శబ్దాలకు స్పందించడం లేదని గ్రహించిన వెంటనే 'బేరా' (బ్రెయిన్ స్టెమ్ ఎవోక్డ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ పరీక్ష చేయించాలి. ఈ పరీక్షతో పసికందుల వినికిడి లోపం ఏ మేరకు ఉందన్నది తెలుస్తుంది. అలాగే పది నెలలు దాటిన పిల్లలు చప్పుళ్లకు స్పందించకపోయినా, ఈ పిల్లలకు మాటలు రాకపోతున్నా వెంటనే అప్రమత్తం కావాలి. ఏడాది లోపున్న పసిపిల్లల్లో వినికిడి శక్తి లోపిస్తే, కోక్లియర్ ఇంప్లాంట్ అమర్చవలసి ఉంటుంది. దీంతో వినికిడి శక్తి పెరిగి పిల్లల ఎదుగుదల ఆరోగ్యకరంగా సాగుతుంది. ఈ ఇంప్లాంట్‌ను అమర్చడం కోసం వైద్యులు పుర్రె లోపల వినికిడి నాడికి ఎలక్ట్రోడ్స్‌ను అనుసంధానించి, కోక్లియాను అమరుస్తారు. చెవి దగ్గర బహిర్గతమయ్యే విడి భాగంలో అవసరాన్ని బట్టి బ్యాటరీలను మార్చుకుంటూ పిల్లలు జీవితకాలం పాటు ఈ వినికిడి పరికరాన్ని వాడుకోవచ్చు.

### ఇది తాత్కాలికమే!

వానాకాలంలో సాధారణ జలుబులతో తాత్కాలిక వినికిడి లోపం తలెత్తవచ్చు. సాధారణంగా ఇది పిల్లల్లో కనిపిస్తూ ఉంటుంది. అలాగే అలర్జీల వల్ల, చలికి బహిర్గతమవడం వల్ల, జలాంతర క్రీడల వల్ల, విమానం నేల మీదకు దిగేటప్పుడు కర్ణభేరి మీద ఒత్తిడి పెరిగి, చెవి పోటు, తాత్కాలిక వినికిడి లోపం తలెత్తవచ్చు. విమానం కిందకు దిగే సమయంలో చెవి పోటు, దిబ్బెడ వేధించే సమస్య ఉన్నవాళ్లు ప్రయాణానికి ముందు ఆవిరి పట్టుకోవాలి. అలాగే విమానం దిగడానికి అరగంట ముందు యాంటీ హిస్టమిన్ మాత్ర వేసుకోవాలి. అలాగే అలర్జీలు, జలుబులకు చికిత్స తీసుకోవాలి. వీటితో తాత్కాలిక వినికిడి లోపం తగ్గిపోతుంది. పబ్‌లు, డిజెల్లోని బిగ్గర శబ్దాలకు బహిర్గతమైన తర్వాత చెవిలో గుయ్యిమనే శబ్దంతో పాటు వినికిడి తగ్గితే వెంటనే వైద్యులను కలిసి చెవి ఇంజక్షన్లు తీసుకోవాలి. లేదంటే కోల్పోయిన వినికిడి శక్తి తిరిగొచ్చే వీలుండదు. ఇలా జరగకుండా ఉండాలంటే, బిగ్గర శబ్దాలతో కూడిన ప్రదేశాలను సందర్శించేటప్పుడు, స్పీకర్లకు దూరంగా ఉంటూ, ఇయర్ ప్లగ్స్ వాడుకోవాలి. అలాగే దీపావళి నాడు టపాసులు కాల్చే సమయంలో కూడా ఇయర్ ప్లగ్స్ వాడుకోవాలి. అయితే అప్పటికే చెవి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు టపాసుల శబ్దాలకు ఏమాత్రం బహిర్గతం కాకుండా, గదులకే పరిమితం కావాలి.

### అకస్మాత్తుగా వినికిడి కోల్పోతే...

కారణం ఏదైనా అకస్మాత్తుగా వినికిడి శక్తి కోల్పోతే, తిరిగి వచ్చేస్తుందిలే అని తాత్సారం చేయడం సరికాదు. ఇలాంటి సందర్భాల్లో ఎంత త్వరగా చికిత్స అందించగలిగితే, వినికిడి శక్తి అంత త్వరగా తిరిగొస్తుంది. ఇలాంటి సందర్భాల్లో వెంటనే వైద్యులను సంప్రతించగలిగితే, చెవిలోకి ఇంజెక్షన్ ఇవ్వడం ద్వారా కోల్పోయిన వినికిడి శక్తిని తిరిగి తెప్పించవచ్చు.



# హై బీపీకి సింపుల్ చిట్కాలు..

ప్రస్తుతం హై బీపీ సమస్య అందరిని ఇబ్బంది పెడుతోంది. వైద్యులు వద్దకు వెళ్లితే.. భారీగా ఫీజు వసూల్ చేస్తున్నారు. దీనితోపాటు అత్యంత ఖరీదైన మందులు రాస్తున్నారు. దీంతో జేబుకు చిల్లు.. అది కూడా గట్టిగా పడుతుంది. అయితే ఇంట్లోనే మనం తినే.. తీసుకునే ఆహారంలో కొద్ది పాటు మార్పులు చేర్పులతో ఈ హై బీపీ సమస్యను దాదాపుగా నియంత్రించువచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అందుకు ఆరు చక్కటి పరిష్కారాలను వారు సోదాహరణగా వివరిస్తున్నారు. మొదటిది.. కీర దోసకాయ.. బీపీని నియంత్రించడానికి ఇది చాలా బాగా పని చేస్తుంది. కేజీ కీర దోసకాయ ఖరీదు చాలా స్వల్పంగానే ఉంటుందన్న విషయం అందరికి తెలిసిందే. వీటిని రోజు తీసుకోవడం ద్వారా సులభంగా హై బీపీని నియంత్రివచ్చు. రెండోవది.. రాతి ఉసిరి (ఆమ్లా).. ఇందులో ఎన్నో పోషకాలతోపాటు విటమిన్లు సైతం ఉంటాయి. ఇది సహజ సిద్ధంగా లభిస్తుంది. అంతేకాకుండా దీని వల్ల అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. ఇది శరీరాన్ని పూర్తిగా శుభ్రం చేస్తుంది. అంటే శరీరంలోని విషాన్ని పూర్తిగా తొలగించే శక్తి.. ఈ రాతి ఉసిరికి ఉంది. ఈ రాతి ఉసిరి.. షుగర్, హై బీపీలను



తగ్గించడమే కాకుండా బరువు తగ్గడంలో సైతం కీలకంగా వ్యవహరిస్తోంది. మూడోవది అన్ని కూరగాయలు.. మరి మఖ్యంగా బెల్ పెప్పర్స్ (సిమ్లా మిర్చి). ఇందులో రంగులు ఉంటాయి. అంటే పసుపు, ఎరుపు, పచ్చని క్యాప్సికమ్ మిర్చి లభిస్తుంది. ఏ రంగులో ఉన్న ఈ మిర్చి తీసుకున్నా.. బీపీ మాత్రం నియంత్రణలోకి వస్తుంది. అలాగే క్యారెట్ సైతం బీపీ తగ్గడానికి సహాయపడుతుంది. నాలుగోది.. ముల్లంగి (ర్యాడిష్) ఇది కొద్దిగా ఘాటుగా ఉంటుంది. అందుకే దీనిని తినడానికి ఎవరూ అంతగా ఇష్టపడరు. కానీ దీనిని కూరగా చేసుకుని తీసుకుంటే మాత్రం చాలా మంచిది. ఐదోవది.. మజ్జిగ (బటర్ మిల్క్): చాలా పల్చగా చేసుకుని మజ్జిగ తాగాలి. అందులో కొద్దిగా జీలకర్ర పొడితోపాటు సొంపు పొడి వేసుకుని తీసుకుంటే వెంటనే రిలీఫ్ ఉంటుంది. పేగులు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. ఆరోవది.. రాత్రి సమయంలో గ్లాస్ వాటర్ తీసుకోవాలి. టీ స్పూన్ సొంపు, జీలకర్ర, ఒక దాల్చిన చెక్కను నీటిలో వేసి నానబెట్టాలి. ఉదయం అందులో పొదీనా వేయాలి. ఈ మిశ్రమంలో ఆఫ్ టీ స్పూన్ ములగాకు పొడి కూడా వేసి బాగా మరిగించాలి. అనంతరం వడ పోసుకుని.. అందులో నిమ్మకాయ పిండుకుని తాగితే.. బీపీ వెంటనే కంట్రోల్ అవుతుంది. ఇది క్రమం తప్పకుండా ప్రతి రోజు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

# కరీంనగర్‌కమిషనరేట్‌లో దసరా వేడుకలు

### ఆయుధాలు, వాహనాలకు సీపీ గౌష్‌ఆలం పూజలు

**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్‌కమిషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో బుధవారం దసరా వేడుకలు నిర్వహించారు. ఆయుధ, జమ్మి, వాహన పూజలను సీపీ గౌష్ ఆలం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమిషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏఆర్) భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్ రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్, సీఐలు శ్రీనివాస్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్, సరిలాల్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# బీసీసీఐకి సారీ చెప్పిన నఖ్వీ


**ఆసియా కప్ ఫైనల్ తర్వాత చెలరేగిన ట్రోఫీ వివాదం**

**బీసీసీఐకి క్షమాపణలు చెప్పిన పాక్ బోర్డు చీఫ్ మోహ్సిన్ నఖ్వీ**

**తప్పు జరిగిందని అంగీకరించినా ట్రోఫీ తిరిగివ్వడానికి నిరాకరణ**

**కప్పు కావాలంటే భారత కెప్టెన్ దుబాయ్ రావాలంటూ కొత్త మెలిక**

**నఖ్వీ డిమాండ్‌ను తిరస్కరించిన బీసీసీఐ.. మరింత ముదిరిన వివాదం**



ఆసియా కప్ 2025 ఫైనల్ అనంతరం చెలరేగిన ట్రోఫీ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చీఫ్ మోహ్సిన్ నఖ్వీ ఎట్టకేలకు దిగివచ్చారు. బీసీసీఐకిఆయన క్షమాపణలు తెలిపారు. అయితే, ట్రోఫీని తిరిగి ఇచ్చే విషయంలో మాత్రం ఆయన ఓ కొత్త మెలిక పెట్టారు. కప్పు కావాలంటే భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్వయంగా దుబాయ్‌లోని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) కార్యాలయానికి వచ్చి తీసుకోవాలని షరతు విధించారు.

సెప్టెంబర్ 28న జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఏసీసీ ఛైర్మన్‌గా కూడా ఉన్న మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో ఆగ్రహానికి గురైన నఖ్వీ, ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని రద్దు చేసి ట్రోఫీని, పతకాలను మైదానం నుంచి తీసుకెళ్లిపోయారు. ఈ ఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ పరిణామాల నేపథ్యంలో నిన్న జరిగిన ఏసీసీ సమావేశంలో నఖ్వీ తన వైఖరిని మార్చుకున్నారు. ఫైనల్ రోజున జరిగిన ఘటనపై బీసీసీఐకి విచారం వ్యక్తం చేశారు. పరిస్థితి అంతగా ముదరకుండా ఉండాల్సిందని ఆయన అంగీకరించినట్టు సమాచారం. అయితే, ఇదే సమావేశంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, నఖ్వీ ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. ఆసియా కప్ ట్రోఫీ ఏసీసీకి చెందినదని, పీసీబీ చీఫ్‌కు కాదని స్పష్టం చేశారు. గెలిచిన జట్టుకు ఇవ్వకుండా ట్రోఫీని, పతకాలను తన హోటల్ గదికి తీసుకెళ్లడం సరికాదని విమర్శించారు. తక్షణమే ట్రోఫీని భారత జట్టుకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి ముందు, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ, పాకిస్థాన్ సీనియర్ నాయకుడైన నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోకూడదని తాము స్పృహతోనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అంతమాత్రాన ట్రోఫీని ఆయన తనతో తీసుకెళ్లే హక్కు లేదని, ఇది చాలా దురదృష్టకరమని, క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తాజాగా నఖ్వీ క్షమాపణ చెప్పినప్పటికీ, ట్రోఫీని తిరిగి ఇచ్చేందుకు పెట్టిన షరతును బీసీసీఐ వెంటనే తిరస్కరించింది. ఫైనల్ జరిగిన రోజున అవసరం లేనిది, ఇప్పుడు భారత కెప్టెన్ ట్రోఫీ కోసం దుబాయ్ ఎందుకు వెళ్లాలని ప్రశ్నించింది. ఈ వివాదం భారత్-పాకిస్థాన్ క్రికెట్ సంబంధాలను మరింత ఉద్రిక్తంగా మార్చింది.

## పీసీబీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయండి

### మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ బాధ్యతల నుంచి మోహ్‌సీన్ నఖ్వీ తప్పుకోవాలని ఆ జట్టు మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్ చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు వైఫల్యం నేపథ్యంలో అఫ్రిది ఈ ప్రతిపాదన చేశాడు. పాకిస్థాన్ మంత్రిగా.. పీసీబీ ఛైర్మన్‌గా నఖ్వీ న్యాయం చేయలేకపోతున్నాడని అభిప్రాయపడ్డాడు. పాకిస్థాన్ క్రికెట్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపే ఛైర్మన్ కావాలని అఫ్రిది నొక్కి చెప్పాడు.ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు భారత్ చేతిలో ఘోర పరాజయాలను ఎదుర్కొంది. భారత్‌తో ఆడిన మూడు మ్యాచ్‌లకు మూడింటిని పాకిస్థాన్ ఓడిపోయింది. ఫైనల్లో పోటీ ఇచ్చినా తొలి రెండు మ్యాచ్‌ల్లో చిత్తయ్యింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా కూడా నఖ్వీ వ్యవహరిస్తున్నాడు. కీలక పదవుల్లో ఉన్న నఖ్వీ పూర్తిగా సలహాదారుపై ఆధారపడుతున్నాడని అఫ్రిది ఆరోపించాడు.పీసీబీ ఛైర్మన్, పాకిస్థాన్ మంత్రి అయిన మోహ్‌సిన్ నఖ్వీ సాబ్‌కు నా అభ్యర్థన, సలహా ఏంటంటే.. పీసీబీ ఛైర్మన్ బాధ్యతల నుంచి వీలైనంత త్వరగా తప్పుకోవాలి. పీసీబీ అనేది పాకిస్థాన్ మంత్రిత్వ శాఖ కంటే పూర్తిగా భిన్నమైనది. కాబట్టి పీసీబీకి ఆయన దూరంగా ఉండాలి. పాకిస్థాన్ క్రికెట్‌కు ప్రత్యేక శ్రద్ధ, సమయం కేటాయించే వ్యక్తి అవసరం. నఖ్వీ పూర్తిగా సలహాదారులపైనే ఆధారపడుతున్నారు. ఈ సలహాదారులు ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారు. క్రికెట్ గురించి తెలియదని ఆయనే స్వయంగా చెప్పారు. కాబట్టి ఆట గురించి తెలిసిన వ్యక్తులను పీసీబీ ఛైర్మన్‌గా, సలహాదారులుగా నియమించాలి.'అని అఫ్రిది విజ్ఞప్తి చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీ సందర్భంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. అయితే ఈ ఘటనపై పీసీబీ ఛైర్మన్‌గా నఖ్వీ అనవసర వివాదాన్ని సృష్టించాడు. మ్యాచ్ రిఫరీని తొలగించాలంటూ ఐసీసీకి ఫిర్యాదు చేశాడు. ఐసీసీ పట్టించుకోకపోవడంతో టోర్నీ నుంచి తప్పుకుంటామని బెదిరింపులకు దిగాడు. ఇక ఆసియా కప్ ఫైనల్ అనంతరం నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు భారత్ నిరాకరించడంతో.. ఆ టైటిల్‌ను ఆటగాళ్లకు ఇవ్వకుండా తన వెంట తీసుకెళ్లిపోయాడు. ఈ వ్యవహారంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేయగా.. క్షమాపణలు చెప్పిన నఖ్వీ.. టైటిల్ కావాలంటే ఏసీసీ ఆఫీస్‌కు వచ్చి తీసుకెళ్లాలని కండిషన్ పెట్టాడు. దాంతో మరింత ఆగ్రహానికి గురైన బీసీసీఐ.. ఐసీసీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైంది.




## టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ హైయ్యెస్ట్ రేటింగ్స్

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్‌లో ఈ ఫార్మాట్‌లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్ కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు.కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్‌లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్ సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్ విషయానికొస్తే ఆసియా కప్‌లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్‌కు చేరుకున్నాడు.బౌలింగ్ విషయానికొస్తే, టీమ్ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్ ప్లేస్‌లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్‌లో 17 వికెట్లతో టాప్‌లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్‌తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్‌లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్‌తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్‌లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్‌ల్లో 200.00 స్ట్రైక్ రేట్‌తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్‌లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్‌గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్‌తో 6 ఇన్నింగ్స్‌ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్‌లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్‌తో భారత్‌ను విజేతగా నిలిపాడు.

## శ్రీలంకపై భారత్ సూపర్ విక్టరీ

2025 మహిళల వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసిం. శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్?లోనే భారత్ ఘన విజయం సాధించిం. గువాహటి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్?లో శ్రీలంకపై టీమ్ఇండియా 59 పరుగుల తేడాతో నెగ్గిం. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 47 ఓవర్లలో 271 పరుగుల ఛేదనలో దిగిన లంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయ్యిం. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ 3, స్నేహ్ రానా, శ్రీ చరణి చెరో 2, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్, అమన్?జోత్ కౌర్ తలో 1 వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మ్యాచ్?ను ఇరుజట్లకు 47 ఓవర్లకు కుంచారు. భారత్ 269-8 పరుగులు చేసిం. ఇక డక్?వర్త్ లూయిస్ ప్రకారం శ్రీలంక టార్గెట్?ను 271గా నిర్ణయించారు. ఈ ఛేదనలో లంక 30 పరుగులకు తొలి వికెట్ కోల్పోయిం. ఓపెనర్ హాసిని పెరీర (14 పరుగులు)ను క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసిం. ఆ తర్వాత వన్? డౌన్‌లో వచ్చిన సమరవిక్రమ (29 పరుగులు)తో కెప్టెన్ అటపట్టు (43 పరుగులు) మంచి భాగస్వామ్యం నిర్మించిం. రెండో వికెట్ కు ఈ ఇద్దరూ 52 పరుగులు జోడించారు.ఈ జోడీని జట్టు స్కోర్ 82 వద్ద దీప్తి శర్మ విడగొట్టిం. అటపట్టు 43 పరుగులకు ఔట్ అయ్యిం. ఆ తర్వాత లంక వికెట్లు త్వరత్వరగా కూలాయి. సమరవిక్రమ (29), వింశీ గుణరత్నే (11), కవిశ దిల్హారీ (15), అనుష్క సంజీవని (6) స్వల్ప స్కోర్లకే ఔట్ అయ్యారు. దీంతో 140 రన్స్‌కు లంక 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిం. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 47 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసిం. అమన్ జోత్ కౌర్ (57 పరుగులు), ఆల్?రౌండర్ దీప్తి శర్మ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో స్నేహ్ రానా (28 పరుగులు, 15 బంతుల్లో) రఫ్ఫాడించిం. వీళ్లతోపాటు ప్రతీకా రావల్ (37 పరుగులు), హర్లీన్ డియోల్ (48 పరుగులు), హర్మన్‌ప్రీత్ కౌర్ (21 పరుగులు) ఆకట్టుకున్నారు. లంక బౌలర్లలో ఇనోకా రనవీర 4 వికెట్లు దక్కించుకుంది. ఉదేశిక ప్రబోధిని 2, కులసూరియా, చమరి ఆటపట్టు తలో 1 వికెట్ పడగొట్టారు.

## ప్రాక్టీస్ సెషన్‌కు పలువురు ఆటగాళ్లు దూరం

ఆసియా కప్ 2025 టోర్నీలో విజేతగా నిలిచిన టీమిండియా నాలుగు రోజుల వ్యవధిలోనే వెస్టిండీస్‌తో రెండు టెస్టల సిరీస్‌కు సిద్ధమైంది. గురువారం(అక్టోబర్ 2) నుంచి అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌లో బరిలోకి దిగనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం అహ్మదాబాద్ చేరిన భారత జట్టు ప్రాక్టీస్ కూడా ప్రారంభించింది. ఈ ఇంటెన్స్ ప్రాక్టీస్ సెషన్‌కు టీమిండియా స్టార్ ఆటగాళ్లు అయిన జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ దూరంగా ఉన్నారు.ఆసియా కప్ 2025 ఫైనల్ ఆడిన ఈ ముగ్గురు ఆటగాళ్లు.. అలసటను తొలగించుకునేందుకు ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదని తెలుస్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇతర ఆటగాళ్లంతా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ప్రాక్టీస్ సెషన్‌ను పర్యవేక్షించాడు. మూడు గంటల పాటు సాగిన ఈ ప్రాక్టీస్ సెషన్ లైట్ వార్మప్‌తో మొదలైంది.ఆ తర్వాత ఫీల్డింగ్ ప్రాక్టీస్‌తో పాటు నెట్స్‌లో ఆటగాళ్లు బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ నెట్స్‌లో స్పిన్నర్లతో పాటు ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్నారు. మిడిలార్డర్ బ్యాటర్లు సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ భారీ షాట్లు సాధన చేశారు. గిల్.. పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ సుదీర్ఘ స్పెల్స్ బౌలింగ్ చేశారు. ఈ ఇద్దరూ ఆటగాళ్లు భారత్-ఏ తరఫున.. ఆస్ట్రేలియా-ఏతో టెస్ట్ సిరీస్ ఆడారు. బౌలింగ్ రిథమ్‌ను అందుకునేందుకు శ్రమించారు. గంభీర్.. ఈ మ్యాచ్‌కు సంబంధించిన పిచ్‌ను పలుమార్లు పరిశీలించాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు టీమ్ కాంబినేషన్‌ను ఎంపిక చేయడంపై గంభీర్ ఫోకస్ పెట్టాడు. ఆస్ట్రేలియా-ఏతో శతకం సాధించిన దేవదత్ పడిక్కల్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. నితీష్ కుమార్ రెడ్డితో జట్టుకు బ్యాటింగ్‌తో పాటు అదనపు పేస్ ఆప్షన్ లభించనుంది. మరోవైపు వెస్టిండీస్ జట్టు వర్షం కారణంగా ఇండోర్ నెట్స్‌కే పరిమితమైంది. అరగంట మాత్రమే సాధన చేసింది. ఈ మ్యాచ్ పిచ్ కండిషన్స్ స్పిన్‌కు అనుకూలంగా ఉండనున్నాయి. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌తో పాటు జడేజా కీలకం కానున్నాడు.












## వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ల హవా

వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు దుమ్మురేపారు. ఒకే రోజు రెండు స్వర్ణాలతో పాటు నాలుగు మెడల్స్‌ను గెలుచుకున్నారు. మంగళవారం జావెలిన్ త్రోలో రెండు బంగారు పతకాలు, ఒక రజతం రాగా.. డిస్కస్ త్రోలో యోగేశ్ కతూనియా రజతం సాధించాడు. పురుషుల ఎఫ్ 64 కేటగిరిలో సుమిత్ అంటిల్ జావెలిన్‌ను 71.37 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో తానే సృష్టించిన ఛాంపియన్‌షిప్ రికార్డ్(2023లో 70.83 మీటర్లు)ను తుడిచిపెట్టాడు. ఈ టోర్నీలో పసిడి హ్యాట్రిక్ కూడా కొట్టాడు. 2023, 24 పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ అతను స్వర్ణం సాధించాడు.సుమిత్ అంటిల్ ముందుగా రెజ్లర్ కావాలనుకున్నాడు. కానీ 17 ఏళ్ల వయసులో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతను నడుపుతున్న బైక్.. ట్రక్‌ను ఢీకొనడంతో ఎడమ కాలిని తీసేయాల్సి వచ్చింది. దాంతో రెజ్లర్ కావాలనే కల చెదిరింది. కానీ క్రీడలపై ఉన్న మక్కువ పోలేదు. 2017లో పారా అథ్లెట్‌గా కెరీర్ ప్రారంభించాడు. జావెలిన్ త్రోలో పట్టు సాధించి ఈ క్రీడల్లో దూసుకెళ్తున్నాడు.పురుషుల ఎఫ్ 44 జావెలిన్ త్రోలో సందీప్ సంజయ్ సర్గార్ స్వర్ణం.. సందీప్ సిల్వర్ మెడల్‌తో మెరిసారు. సంజయ్ 62.82 మీటర్ల త్రో వేయగా.. సందీప్ 62.67 మీటర్లు జావెలిన్ విసిరాడు. ఎడినిల్‌సన్(బ్రెజిల్) బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు.

మహారాష్ట్రకు చెందిన సందీప్ సంజయ్ నేపథ్యం భిన్నమైనది. నాలుగేళ్ల వయసులోనే ఒక ప్రమాదంలో అతడి కాలికి తీవ్ర గాయమైంది. ఆటపై ఆసక్తితో అతను పారా జావెలిన్‌వైపు అడుగేసాడు. ఆర్థికంగా అవరోధాలు ఎదురైనా.. సాధన మానలేదు. ఒకవైపు పుణెలో డెలివరీ బాయ్‌గా పని చేస్తూనే శిక్షణ సాగించిన అతడు.. తొందరగానే ఆటపై పట్టు సంపాదించాడు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. 2022లో ప్రపంచ పారా గ్రాండ్‌ప్రిలో పసిడి నెగ్గాడు. 2024 షార్జాలో జరిగిన ప్రపంచ పారా గ్రాండ్ ప్రిలోనూ స్వర్ణంతో మెరిశాడు. ఇప్పుడు ప్రపంచ అథ్లెటిక్స్‌లో తొలిసారి బరిలో దిగి పసిడితో సత్తా చాటాడు.



## ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్

'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.

## జీవీ ప్రకాశ్, సింగర్ సైంధవిల వైవాహిక బంధానికి తెర

### పరస్పర అవగాహనతో విడాకులు





ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్, సింగర్ సైంధవి వైవాహిక బంధంగా ముగిసింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతు న్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. దాంతో దాదాపు 12 సంవత్సరాల వైవాహిక బంధం ముగిసిపోయింది. ఇద్దరు గతకొంతకాలంగా వేర్వేరుగా ఉంటూ వస్తున్నారు. ఈ ఏడాది మార్చి 24న చెన్నైలోని మొదటి అదనపు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి సెల్వ సుందరి ఆరు నెలల గడువు గడువు ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 25న మరోసారి పిటిషన్ విచారణకు వచ్చింది. జీవీ ప్రకాశ్, సైంధవి ఇద్దరూ స్వయంగా కోర్టుకు హాజరై విడిపోవాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఈ దంపతులకు కుమార్తె ఉంది. ఎవరి వద్ద ఉంటుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. తన సంరక్షణలోనే ఉ ంటుందని సైంధవి చెప్పగా.. జీవీ ఇందుకు అభ్యంతరం చెప్పలేదు. ఈ క్రమంలో కోర్టు విడాకులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

జీవీ ప్రకాశ్ ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మేనల్లుడు. కోలీవుడ్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే, హీరోగానూ పలు చిత్రాల్లో నటించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు సంగీతం అందించాడు. సైంధవి 12వ సంవత్సరాల వయసులో ఓ టీవీ షో సింగర్‌గా గుర్తింపు పొంది. విక్రమ్ అన్నియన్ (తెలుగులో అపరిచితుడు) చిత్రంతో సినీరంగంలోకి సింగర్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో పాటలు పాడింది. తెలుగులో తొలిసారిగా ఎంఎం కిరవాణి సంగీత దర్శకత్వం వహించిన 'గంగోత్రి' సినిమాలో 'రైలుబండి' పాటను ఆలపించింది. ఈ తర్వాత నాగార్జున డాన్ సినిమాలో 'ముద్దే పెట్టు ముద్దేపెట్టు' సాంగ్‌ను ఆలపించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో పాటలు పడింది.




## మన శంకరవరప్రసాద్ గారు

### శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.

## సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు

### నటి దీపికా పడుకొణె సమాధానం



గత కొన్ని రోజులుగా దీపికా పడుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్స్ తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.

## తేరే ఇష్క్ మే టీజర్ విడుదల

బాలీవుడ్‌లో 'రాన్‌జానా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో హీరో ధనుష్ మరోసారి చేతులు కలిపారు. ఈ జంట కొత్త సినిమా 'తేరే ఇష్క్ మే' పేరుతో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీతో పాటు తమిళ భాషలో కూడా ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కృతి సనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో ధనుష్ పాత్రలోని భావోద్వేగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రేమలో మోసపోయిన వ్యక్తి ఆవేదనను ఆయన శైలిలో చూపించగా.. 'నా తండ్రి అంత్యక్రియలకు బనారస్ వెళ్లాను.. నీ కొత్త జీవితం కోసం పవిత్ర గంగాజలం తెచ్చాను. కనీసం నీ పాత పాపాలు కడుక్కో' అని కృతితో చెప్పే డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథ రాసిన ఈ సినిమాను ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# జగిత్యాల జిల్లా ప్రజలకీ విజయదశమి శుభాకాంక్షలు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్
- విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్
- జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు



**నేటి సాక్షి ( పూరేళ్ళ బాపు )జగిత్యాల టౌన్ :** జగిత్యాల (అక్టోబర్ 1):విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్ముడురిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో డిఎస్పీ లు వెంకటరమణ, రఘు చందర్, రాములు, వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు



- దేవి శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర యువ నాయుకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి(టి. రమేష్) కుత్బుల్లాపూర్:** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఆయన 128, డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి అర్చనలు చేసి, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు.ప్రతి మండపంలో స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా, బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో దర్శనాలు చేశారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి ఇచ్చే పండుగ. అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ సందర్భనలో కావాలి గణేష్ బీ నరసింహ రెడ్డి, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్

- దేవి నవరాత్రులు ఉత్సవ సందర్బంగా అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్



**నేటి సాక్షిప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ కేటీఆర్ కాలనీలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ & మాజీ కార్పొరేటర్ రవి కిరణ్, మరియు కేటీఆర్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ శ్రీమాతా ఫుడ్ కోర్ట్ యజమాని గడ్డం మహేందర్ ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ గారు, నాయకులు మహేందర్(మున్నా) , ఎన్ఎంసి యువజన అధ్యక్షులు ప్రవీణ్, యువకులు చెన్న కేశవ్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో జెఎస్ఆర్ యూత్ సభ్యలు ప్రవీణ్, చరణ్, అభినవ్, వినోద్ వారు ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ గారు, నాయకులు కుమార్ రెడ్డి, శివ, జెఎస్ఆర్ యూత్ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ డిమాజీ ప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నారు.

# పామాపురం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక



- పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే జిఎంఆర్..

**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 1 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు కొత్త జోష్ వస్తుంది. గత కొన్ని రోజులుగా దేవరకద్ర నియోజకవర్గంలో బిఆర్ ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇటీవల దేవరకద్ర కు చెందిన మాజీ ఎంపిటిసి ఉమ్మిగారి వెంకటేష్,బలుసుపల్లి మాజీ సర్పంచ్ శంకర్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే. ఇది ఇలా ఉండగా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మండలం పామాపురం గ్రామానికి చెందిన రాఘవేంద్ర సాగర్, యూసఫ్, పెంటన్న, తెలుగు నరసింహ, గుజ్జుల అంజి, సుశీలమ్మ, సుజాతమ్మలు బుధవారం ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులకు పార్టీ అధిష్టానం అండగా ఉంటుందన్నారు.

# దసరా పండుగను విజయవంతం చేయండి

## మరికల్ యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 1 :** దసరా పండగను పురస్కరించుకొని నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాలలో మరికల్ పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మరికల్ యువకమండలి అధ్యక్షులు మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కోరారు. బుధవారం మరికల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా యువక మండలి ఆధ్వర్యంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ఆర్కెస్ట్రా... సంస్కృత కార్యక్రమాలు... అదేవిధంగా మరికల్ పట్టణంలోని ప్రతి వార్డులో కాషాయపు జెండాలు ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు రమణాసురుడి భారీ కట్ అవుట్ ను ఏర్పాటుచేసి సాయంత్రం ఐదు గంటల లోపు దహన సంస్కారాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి మరికల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు, యువకులు మహిళలు పాల్గొని ఆయన కోరారు. ఈ సమావేశంలో యువకమండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

## పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే..



**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 1 :** మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్. సి. లక్ష్మారెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ బుధవారం హైదరాబాద్ లోని ఆమె నివాసంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పాలమూరు జిల్లా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఆమె పార్థీవ దేహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

# తండ్రి మృతి చెందిన చిన్నారి జన్మదిన వేడుకల్లో మాజీ ఎంపీపీ



**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 1 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో బుధవారం తండ్రి మృతి చెందిన చిన్నారి జన్మదిన వేడుకల్లో మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు. దేవరకద్ర కు చెందిన అజ్జు గత రెండేళ్ల క్రితం గుండె నొప్పితో మృతి చెందారు. అయితే అజ్జు కూతురు హానియా జన్మదిన వేడుకల్లో మాజీ ఎంపీపీ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ చిన్నారికి కేక్ కట్ చేసి వారు స్వీట్ తినిపించి ఆశీర్వదించారు.

# 3 న హజరత్ మహబూస్వాని గంధ మహోత్సవాలు



**నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 1:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు వెలిసిన హజరత్ మాబు స్వామి గంధ మహోత్సవాలు ఈనెల మూడున భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మహమ్మద్ కరీం ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి మహోత్సవాలకు నారాయణపేట జిల్లాలోని ధన్వాడ, మరికల్, నర్వ, ఊట్కూర్, నారాయణపేట, చిన్నచితకుంట దేవరకద్ర విద మండలాల నుండి భక్తులు భారీ ఎత్తున గంధ మహోత్సవాలకు హాజరవుతారని ఆయన వివరించారు. భక్తులు భారీ ఎత్తున హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న

- బీజేపీ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జైశంకర్ గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిషన లో గణేష్ హౌసింగ్ కాలనీ టీమ్ స్టెప్అప్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అమ్మవారు దుర్గా అవతారంలో దర్శనమిచ్చి భక్తులకు ఆశీర్వాదం ప్రసాదించారు. ఈ సందర్భంలో ప్రధాన అతిథిగా బీజేపీ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జైశంకర్ గౌడ్ పాల్గొని, భక్తజనులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో సేవా కార్యక్రమాలు, ముఖ్యంగా అన్నదానం అత్యంత పుణ్యకార్యమని, ఇలాంటి సత్కార్యాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. అలాగే జీడిమెట్ల డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు పులి బలరాం, అర్జున్, లక్ష్మణ్, మనిష్, తేజ, హరి, నాయుడు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానికులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని ఆనందభరితులయ్యారు.

# శ్రీశ్రీశ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో దుర్గ మాత



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 1 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల ఎలిగండ్ల గ్రామంలో ఓం శ్రీమాత్రే నమః శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం 10వ రోజు శ్రీశ్రీశ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు దర్శన భాగ్యము కల్పించినారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

# అనుభవం అనేది పుస్తకాలలో దొరకదు,...

వృద్ధుల సాన్నిధ్యంలోనే లభిస్తుంది

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నేటి సాక్షి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 – జీడిమెట్ల డివిజన్ ప్రసూన నగర్ లోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటిజన్స్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అనుభవం అనేది పుస్తకాలలో దొరకదు, వృద్ధుల సాన్నిధ్యంలోనే లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాయన సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సాగర్ రెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి సిద్ధులు గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి నాగచంద్రారెడ్డి, సలహాదారులు కె. నాగేంద్రబాబు, నాయకులు రమేష్, శంకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష నాయకుల సమావేశం



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 1 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల పై మండలంలోని వివిధ పార్టీల నాయకుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ రామకోటి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం జరగబోయే స్థానిక ఎన్నికల్లో అక్టోబర్ గోడలపై రాయడం గాని, అధిక మె-ంత్తంలో డబ్బులు పంపిణి గాని చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 50 వేలకు మించి డబ్బులు ఉంటే వాటి పూర్తి వివరాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనలను మండలంలోని అఖిలపక్ష నాయకులు పాటించాలన్నారు. ఈ మండల ఎంపీడీవో కొండన్న, ఎంపీ ఓ పావని, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారికి పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**నేటి సాక్షి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ రావి నారాయణ రెడ్డి నగర్ ఫేస్ 3 లో జగదీష్ బృందం మరియు కాలనీ అధ్యక్షులు డి. భాస్కర్ ఆధ్వరంలో దసరా నవరాత్రులు భాగంగా మంగళవారం మహిషాసుర మర్దిని అవతారాలతో అలంకరించిన అమ్మవారిని రాష్ట్ర బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దర్శించుకున్నారు. అనంతరం అన్న ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఓ బి సి ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ అధ్యక్షులు భాస్కర్ శంకర్ నాయుడు నవీన్ కృష్ణ శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిఎస్టి తగ్గింపు వ్యవసాయ రంగానికి మరింత ఊతం



- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రెట్టింపు ప్రయోజనాలను అందిస్తూ అండగా నిలుస్తున్నాయి..
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు
- జిఎస్టి తగ్గింపుతో వ్యవసాయ రంగానికి చేకూరే ప్రయోజనాల పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన ఎంపీ దగ్గుమళ్ళ..,జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు...

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్- 1 :** రైతాంగాన్ని ప్రోత్సహించే దిశగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు, పనిముట్ల కొనుగోలు పై భారీ మొత్తంలో జీఎస్టీని తగ్గిచడమే కాక. కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మరింత అండగా నిలిచాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు, బుధవారం చిత్తూరు కలెక్టరేట్లోని ఆవరణలో వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి చేకూరే ప్రయోజనాల పై అవగాహన కలిగించేందుకు పెద్ద ఎత్తున ప్రదర్శనకు ఉంచిన ట్రాక్టర్ల, వివిధ వ్యవసాయ పనిముట్లను పరిశీలించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు నగర మేయర్ కుమారి అముద, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళి మోహన్.., మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి,, మాజీ ఎమ్మెల్సీ బి.ఎన్.రాజ.అంతకుమునుపు కలెక్టరేట్లోని PGRS సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జీఎస్టీ అవగాహన సదస్సును ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 22 నుండి కొత్త జీఎస్టీ స్లాబులు అమల్లోకి వచ్చాయని, భారత ప్రధాని ఆగస్టు 15న ఎర్రకోట నుండి జీఎస్టీ ఫలాలను ప్రకటించడం జరిగిందన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా వినియోగదారులకు చేకూరుతున్న ప్రయోజనాలను తెలియచెప్పేందుకు దసరా నుండి దీపావళి వరకు జీఎస్టీ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. దేశ రైతాంగానికి భారీ ప్రయోగాన్ని చేకూర్చేందుకు ఆలోచన చేసిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసేందుకు వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు, పనిముట్లపై 13 శాతం, 7 శాతం స్లాబులను సవరిస్తూ ఒకే ఒక్క స్లాబ్ గా ఐదు శాతం జీఎస్టీ కి తగ్గించడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది వరకు ఉన్న జి ఎస్ టి విధానంలో సంస్కరణలు తీసుకువచ్చి జి ఎస్ టి 2.0 ను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ విధానం ద్వారా గతం లో ఉన్న 0, 5, 12, 18, 28 లను కుదించి 0, 5, 18 శ్లాబ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. నిజానికి ఈ శ్లాబ్ విధానం ద్వారా కేంద్ర రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గడంతో పాటు రాష్ట్రాలకు అందే నిధుల వాటా సైతం తగ్గే అవకాశం ఉందని, కానీ శ్లాబ్ విధానం లో మార్పులు రావడంతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా ప్రభుత్వానికి అందే ఆదాయం తగ్గబోదని అంచనా వేయడం జరిగిందన్నారు. సామాన్య మానవుడి కొనుగోలు శక్తి ని పెంచి పరిశ్రమలు ఏర్పాటుతో రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందన్నారు. రెండు శ్లాబ్ విధానంతో పన్ను విధానం మరింత సులభతరం అయ్యిందన్నారు. జి ఎస్ టి 2.0 ద్వారా సామాన్య మానవులు వాడే నిత్యావసర ధరలు చాలా వరకు తగ్గాయని, జి ఎస్ టి 2.0 ద్వారా మున్ముందు ప్రజలకు మరింత లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారా దానికి అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యం కూడా పేరుతుందని, దీంతో పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగ రైతులకు వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, డ్రోన్ లు, అక్వా కల్చర్ పరికరాలు, బయో పెస్టీసైడ్స్, తదితరాల ధరలు తగ్గడం ద్వారా రైతులు మరింత ఆదాయాన్ని చూడొచ్చన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూవ్యవసాయ రంగం, వైద్య పరికరాలు, విద్యా సామాగ్రి, ఆరోగ్య భీమా అంశాలపై పెద్ద ఎత్తున రాయితీలను అందించడంతోపాటు, కొన్నింటికి జీరో శాతం జీఎస్టీ కి పరిమితం చేయడం అభినందించదగిన విషయం అన్నారు. రాష్ట్రం, దేశం ప్రయోజనాల కోసం నిరంతరం ఆలోచన చేస్తున్న ఇటువంటి ప్రభుత్వాలను మనం వెన్నంటే నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ ప్రతినిధి మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయుచున్నదని అందులో భాగంగా జీఎస్టీ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారుజి.ఎస్.టి తగ్గింపుతో బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, రవాణా అంశాలకు పిల్లలు, సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, ఆక్వా రైతులు, ట్రేడింగ్ ఎంఎస్ఎంఇలు, నేత, హస్త కళాకారులు, పేపరు – ప్యాకేజింగ్, సెలూన్లు, స్పా. యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి, హెుహెుమానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికకు సంబంధించిన విద్య, జీవితబీమా, ఆరోగ్య బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు, ఇ-కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ, కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం – హాస్పిటాలిటీ, ట్రాన్సుపోర్టు, లాజిస్టిక్స్, బొమ్మలు, స్పోర్ట్సు గూడ్స్, రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్, మాన్యూ ఎక్స్ప్లోరింగో రంగాల్లో హెు హెు జి.ఎస్.టి తగ్గుదల ఉ ందన్నారు. జి.ఎన్.టి తగ్గింపుతో సామాన్య కుటుంబాలకు అత్యంత ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 స్లాబ్ లుగా ఉన్న జి.ఎన్.టిని రెండు స్లాబ్ లుగా తగ్గించిందని చెప్పారు. జి.ఎస్.టి తగ్గింపు వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరు స్తుందన్నారు. అనంతరం ఏపీ ఎంఐపి ఆధ్వర్యంలో లబ్ధి పొందిన రైతులకు వివిధ పనిముట్లు సంబంధించిన ప్రొసెడింగ్ కాపీలను ప్రముఖులచే పంపిణీ చేశారు. అనంతరం జిఎస్టి తగ్గింపుతో వ్యవసాయ రంగానికి చేకూరే ప్రయోజనాల పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎంపీ దగ్గుమళ్ళ..,జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళి కృష్ణ, డిడి మధుసూదన్ రెడ్డి, ఏపీఎంఐపి పిడి మధుసూదన్ రెడ్డి, పట్టు పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ పద్మావతి, మత్స్య శాఖ ఏడి రవి కుమార్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో

**నేటి సాక్షి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సాహంగా, ఆనందంగా నిర్వహించబడింది. గ్రామంలోని ఆడపడుచులు, మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మలను సిద్ధం చేసి, సంప్రదాయ పాటలతో ఊరంతా సందడి చేశారు. సాంప్రదాయ వేషధారణలో పాల్గొన్న మహిళలు బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, చిన్నారులు సమిష్టిగా పాల్గొని బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాల్లో బతుకమ్మకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. గ్రామంలోని మహిళలు అందరూ కలిసి సామరస్యంతో పండుగను జరుపుకోవడం విశేషం. స్థానిక కళాకారుల పాటలు, డ్యాన్సులు, ఆటలు కార్యక్రమానికి మరింత ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం చివరగా బతుకమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అధికారులు, గ్రామ కమిటీ సభ్యులు భద్రతా చర్యలు తీసుకున్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 2 అక్టోబర్ 2025




# ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో ప్రపంచం వృద్ధాప్య దినోత్సవం



**నేటి సాక్షి (పూరేళ్ళ బాపు )జగిత్యాల టౌన్ :** జగిత్యాల (అక్టోబర్ 1): వయస్సు పైబడిన వారు తమ జీవనాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా మార్చుకొని జీవించినప్పుడే తమ వృద్యాప్యంను జయించగలరని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరు హేమంత్ పేర్కొన్నారు. ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచం వృద్ధాప్య దినోత్సవం పురస్కరించుకుని ప్రపంచ వృద్యాప్య దినోత్సవ కార్యక్రమం - సదస్సు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ వృద్యాప్య దినోత్సవం మన సమాజంలో వృద్ధుల హక్కుల పరిరక్షణ, శ్రేయస్సుపై దృష్టి సారించేందుకు గుర్తింపబడిన రోజుని, వృద్ధుల అనుభవం సమాజానికి వెలకట్టలేని సంపద అని, వారిని వేరుపరచకుండా క్రియాశీల భాగస్వాములుగా చేర్చాల్సిన అవసరం ఉందని కోరారు.జిల్లా పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లా గంగారాజం మాట్లాడుతూ వృద్ధులు భారం కాదని, వారు బలం అన్నారు వారి హక్కులను గౌరవించడం, అవసరాలను గుర్తించడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు.వృద్ధాప్యంలో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు చికిత్స అంశంపై డాక్టర్ భీమనాతి శంకర్ మాట్లాడుతూ మధుమేహం, మూత్రపిండాల వ్యాధి మరియు గుండె సమస్యలు వంటి దీర్ఘకాలిక పరిస్థితులకు వ్యక్తిగతీకరించిన రక్షణ ప్రణాళికను రూపొందించుకొని ప్రతి ఒక్కరూ తమ వైద్యుడిని సంప్రదించాలని కోరారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రధర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో మనం తీసుకోవలసిన ఆహార అలవాట్లు ఆరోగ్యవంతమైన జీవితానికి కావలసిన పోషకాలనుంచి వివరించడం జరిగింది. ప్రముఖ ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ సురేష్ పంబి మాట్లాడుతూ వృదాప్యంలో ఎముకల సంబంధించిన సమస్యలు సర్వసాధారణమని వాటిని ముందు జాగ్రత్తతో నివారించవచ్చని తెలిపారు. సమస్య ముందే గుర్తించి వాటి బారిన పడకుండా జాగ్రత్త పడడం ముఖ్యమని తెలిపారు.ఆర్థికపరమైన అంశాల గురించి ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ శేఖర్ రెడ్డి సలహాలు సూచనలు అందించడం జరిగింది. మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం అంశంపై నరహరి దాస్ ప్రభూజీ మాట్లాడుతూ కుటుంబం, స్నేహితులు లేదా కమ్యూనిటీ సమూహాలతో సామాజికంగా చురుకుగా ఉండటం మానసిక శ్రేయస్సును కాపాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి , కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గా మౌనిక

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గా మౌనిక బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. దుర్గ సముద్రం గ్రామంకు చెందిన టీడీపీ సీనియర్ నేత,ఊరిబిండి మునిశేఖర్ రాయలు సతీమణి సి.మౌనికను తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గా ప్రభుత్వం నియమించింది. ఆ మేరకు ఏపీ అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ నుంచి ఉత్తర్వులు రావడంతో ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించారు. తిరుచానూరు మార్కెట్ యార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ తో పాటు కొత్తగా నియమితులైన మార్కెట్ యార్డు డైరెక్టర్లు వైస్ చైర్మన్ గా సుబ్రహ్మణ్యం రెడ్డి, డైరెక్టర్ లుగా ఎస్ పుష్ప,టి బేబీ సరోజ,ఎ లతమ్మ,ఎల్ ప్రసన్న,బి సిద్ధారెడ్డి,జె శ్రీవారి,ఇ జమున,ఎ ఆశా, ఎస్ ముంతాజ్ బేగం,వి విజయకుమార్,డి రాధీష్,సి శాంభశివయ్య,పి విజయకుమార్, బాధ్యతలు స్వీకరించారు. పదవులు చేపట్టిన వారందరినీ పలువురు టీడీపీ నేతలు తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, రామచంద్రాపురం మండల పార్టీ మేకల తిరుమలరెడ్డి, ఆర్ సి పురం సింగల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, నాయకులు ఎ మధుసూదన నాయుడు, వైకుంతం శ్రీధర్ నాయుడు, కిశోర్ రెడ్డి,రవి రాయలు,కార్యకర్తలు, బంధువులు అభినందించారు.



# అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లను



- అర్హులైన లబ్ధిదారులందరికీ కూటమి ప్రభుత్వం పింఛన్లను అందిస్తోంది
- ఎవరికి అన్యాయం జరగదు
- ప్రతినెల పండుగలా పింఛన్ల పంపిణీ కార్యక్రమం
- ఏపీ సీఎం చంద్రబాబు సుపరి పాలనకు నిదర్శనం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు :** అర్హులైన లబ్ధిదారులందరికీ కూటమి ప్రభుత్వం పింఛన్లను అందిస్తూ.., పింఛన్ల కార్యక్రమాన్ని ప్రతినెల పండుగ వాతావరణంలో నిర్వహిస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు. బుధవారం చిత్తూరు నగరంలోని 24, 25 డివిజన్లలోని అంబేద్కర్ నగర్, శంకరయ్య గుంట ప్రాంతాలలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల పాల్గొని, ఆత్మీయంగా.., ఆప్యాయంగా పలకరిస్తూ.. లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. అంతేకాకుండా ప్రతినెలా పింఛన్లు అందుతున్నాయా లేదా అంటూ వారిని ఆరా తీశారు. అంతకుముందు అంబేద్కర్ నగర్, శంకరయ్య గుంటకు చేరుకున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , మేయర్ కుమారి అముద , డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి,నగర కమిషనర్ నరసింహ ప్రసాద్, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ కు 24,26 డివిజన్ ఇన్ చార్జీలు శివకుమార్ సుబ్రహ్మణ్యం, శంకరయ్య గుంట, అంబేద్కర్ నగర్ కూటమి నాయకులు, . కార్యకర్తలు.. కార్పోరేటర్ అశోక్, స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలికారు. కర్పూర హారతులిచ్చి బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎంపీ ,ఎమ్మెల్యేలు అక్కడే ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మాట్లాడుతూ.మాది ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు రావడంతో పాటు వారి కష్టాలలో భాగస్వామ్యం కావడం,. . పారదర్శక పాలనను అందించడమే ... మా నినాదం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛలను అందించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టి, ఆ దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.

# అపోలో విద్యార్థుల స్వచ్ఛతే సేవా- ఫ్లాష్ మాబ్

- శుభ్రతే ఆరోగ్యానికి బాట- సందేశం ఇచ్చిన విద్యార్థులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** అక్టోబర్ 1, చిత్తూరు టౌన్(రిపోర్టర్ - జయచంద్ర) స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా అపోలో యూనివర్సిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం చిత్తూరులోని గంగినేని చెరువు చిల్డ్రన్స్ పార్క్ లో విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, డ్యాన్స్ క్లబ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో స్వచ్ఛత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పాటలు, నృత్యాలు, సృజనాత్మక ప్రదర్శనల రూపంలో వాలంటీర్లు, విద్యార్థులు మన పరిసరాలు మన చేతుల్లోనే.. శుభ్రంగా ఉంచుకోవాలి" అనే సందేశాన్ని అందించారు. ప్రజల్లో ఉత్సాహం కలిగించే విధంగా రూపొందించిన ఈ ఫ్లాష్ మాబ్ స్థానికుల దృష్టిని ఆకర్షించింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఆసక్తిగా వీక్షించారు. "శుభ్రతే ఆరోగ్యానికి బాట" అనే నినాదాన్ని ప్రతిధ్వనింపజేసిన విద్యార్థులు సమాజంలోని ప్రతి ఒక్కరూ శుభ్రతా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛతా సందేశంను సృజనాత్మకంగా అందించిన ఈ ఫ్లాష్ మాబ్ స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డేనియల్ వీ, భాగ్యశ్రీ మిశ్రా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. గాయత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రావి ఆకుపై డిజిపి శశిధర్ రెడ్డి చిత్రపటం



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 1 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి చెందిన ఆర్ట్ టీచర్ లద్దల బాలరాజ్ రావి ఆకు పై వేసిన తెలంగాణ నూతన డీజీపీ శివధర్ రెడ్డి గారి చిత్ర పటాన్ని బహుకరించి తమ ఇంటెలిజెన్స్ విభాగం నుండి ప్రస్తుత నూతన డీజీపీగా నియమితులైన సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ధన్వాడ గ్రామ వాసి ఏస్ ఐ జట్రం సతీష్ గౌడ్ కలిశారు.

# మహిషాసుర మర్ధిని గా వైష్ణవి దేవి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంబు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రుల లలో పదవ రోజున 'మహిషశురా మర్థిని' అలంకారం లో దర్శనం ఇచ్చిన వైష్ణవి దేవి ఈ రోజు ఉభయ దారులుగా చింతమాకులపల్లి కు చెందిన వెంకట్ రమణ రమాదేవి మేలింగ్ దొడ్డికి చెందిన శ్రీరాముల రెడ్డి కాంతమ్మ తిరువని పల్లికి చెందిన మునిరాజా ప్రమీల బెంగళూరుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి రమాదేవి బెంగళూరుకు చెందిన రమేష్, లక్ష్మి బెంగళూరుకు చిన్నా రెడ్డప్ప రెడ్డి రతీదేవి , ఆలయ ధర్మకర్త వినోద్ రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# దుర్గాదేవిగా అవతరించిన నాంచారమ్మ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణంలోని నాంచారమ్మ దుర్గాదేవిగా అవతరించారు దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి ఉదయాన్నే ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము దుర్గాదేవి అలంకరణ నిర్వహించారు విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఉభయ దారులు పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ ఆధ్వర్యంలో భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

# మహిషాసుర మర్దినిగా అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు ఉదయాన్నే వేద పండితులు అర్చకల ఆధ్వర్యంలో విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు తిరుపతి వేణుగోపాల్ రెడ్డి సుగుణ పుంగనూరు వెంకటరమణ గంగిరెడ్డి శాంతమ్మ రెడ్డప్ప శంకరమ్మ ముఖేష్ శిల్ప మాదం వారి పల్లికి చెందిన వెంకటనారాయణ రత్నములు అలంకరణకు ఉభయ దారులుగా వ్యవహరించారు యాగశాలలో జరిగిన వివిధ ఉపమాలలో ఉభయ దారుల ఆధ్వర్యంలో చేయించి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో పూర్ణాహుతి గావించారు అనంతరం ఉభయ దారులకు అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు ఆలయ అర్చక అధికారి సిబ్బంది సేవలు అందించారు

# వేంపెంట గ్రామంలో పెన్షన్లు పంపిణీ

- వేంపెంట గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ రామసుబ్బమ్మ,సింగపూర్ టేకూరి నాగేశ్వరావు ,



**నేటి సాక్షి:పాములపాడు 01 అక్టోబర్ :** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రామసుబ్బమ్మ, సింగపూర్ టేకూరి నాగేశ్వరావు, పాల్గొన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న గొప్ప మనసు ఉన్న ఫ్యామిలీ టేకూరు.పదానికి నిదర్శనం, ఈ తల్లి తనయుల చిత్రం..నిత్యం ప్రజల కోసం ప్రజా సేవలో నిమగ్నం అయిపోయే నిస్వార్ధ సేవకులు.ఇలాంటి గొప్ప వ్యక్తులు ఉంటడం వేంపెంట అదృష్టం వరం అని గ్రామ ప్రజలు కార్యకర్తలు చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా టేకూరి.నాగేశ్వరరావు.. మాట్లాడుతూ పేదల ఇంట్లో పెద్ద కొడుకులాగా మన ముఖ్యమంత్రి .నారా చంద్రబాబు నాయుడు . ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ రూపంలో ప్రతి ఇంట్లో వెలుగులు నింపుతున్నారు.పేదల ఆపన్న హస్తం,ఇలాంటి విజనరీ ఉన్న సమర్ధవంతమైన నాయకుడు పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని,సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళలాగ భావిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు.అంతేకాకుండా మన వెంపెంట లో పింఛన్ దారులు అందరూ దసరా పండుగ ముందే ఇవ్వడం వలన లబ్ధి దారుల్లో చాలా ఆనందం వ్యక్తం చేశారు.ఈ అందరి ఇళ్ళ లో సుఖసంతోషాలు తో ఈ దసరా పండుగ జరుపుకోవాలని అందరికీ ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని వేంపెంట గ్రామంలో కానీ మన మండల ప్రజలు అందరూ ఈ పింఛన్లు పండుగ చాల సంతోషంగా జరుపుకోవాలని దానికి మనమందరం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియ పరుచుకోవాలి. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్, సుబ్బారావు, వేమా రెడ్డి,రమేష్ రెడ్డి, యువరాజు, ప్రసాద్, చంద్ర, బోనాల భాస్కర్,మొగిలి శ్రీను, శ్రీధర్, రమేష్, నులక స్వాములు, సుందరాజు, సుంకేసుల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ లో నిలకడగా నీటిమట్టం

1షెట్టర్ తెరిచి నీటి విడుదల...



**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 1:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ భారీ నీటిపారుదల ప్రాజెక్టులో బుధవారం నీటిమట్టం నిలకడగా ఉంది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే వాగుల నీటి ఉధృతి బాగా తగ్గింది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం పెరగడం లేదు. దీంతో కేవలం ప్రాజెక్టు ఒక 1 షెట్టర్ తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సెలవు దినాలు కావడంతో కోయిల్ సాగర్ ను చూడటానికి పర్యాటకులు ప్రాజెక్టు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దీంతో కోయిల్ సాగర్ ప్రాజెక్టు పర్యాటకులతో సందడిగా కనిపిస్తుంది.

# సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన



**నేటి సాక్షి చౌడేపల్లి న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం మండలంలోని రైతు సేవా కేంద్రాలలో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ పథకంలో భాగంగా ట్రాక్టర్లు, ట్రాక్టర్ విడిభాగాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రిప్ పరికరాలు, పాలక్యాన్లు మొదలైన రైతులకు ఉపయోగపడే వస్తువులపై జీఎస్టి 12 శాతం నుండి 5 శాతం కు ప్రభుత్వం తగ్గించినట్లు వివరించారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, వెటర్నరీ డాక్టర్ దినేష్ ఏఈఓ శివ శంకర్ పాల్గొన్నారు.

# అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2 :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం లో ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ నగర్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులు, 191 ఎన్టీఆర్ నగర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పెద్దలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు..

# కావర్ కొత్తపల్లిలో ఉద్రిక్తత.



**నేటి సాక్షి, కోటపల్లి: (ఆత్రం మధుకర్) :** చెన్నూరు నియోజక వర్గంలోనీ కోటపల్లి మండలం కావర్ కొత్తపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎన్నో ఏళ్లుగా పట్టు పురుగుల పెంపకం పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ రైతులను అటవీ అధికారులు అడ్డుకున్నారు. అడవిలో పట్టుపురుగుల పెంపకం నిషేధం అని , అడవిలోకి రావద్దని అటవీ అధికారులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమకు ఉపాధి లేకుండా అటవీ అధికారులు చేస్తున్నారని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉపాధి కల్పించే పట్టుపురుగుల పెంపకాన్ని అడ్డుకోవద్దని ఆదివాసులు కోరారు.

# సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులు




బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నేటి సాక్షి, కుత్బుల్లాపూర్ :** 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులుగా ఉండాలన్నారు. నేటితరం ఇంట్లోని వయోవృద్ధులను భారంగా కాకుండా వారితో ప్రేమగా ఉన్నట్లయితే జీవితంలోని ఆటుపోట్లను ఎలా ఎదుర్కోవాలో వారి నుండి తెలుసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు నరహరి గౌడ్, ఎన్. నాగేష్ కుర్మ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు బిక్షపతి గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట వేణు, ఆటో బలరాం, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు నార్లకంటి శ్యామ్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, భూపాల్ రెడ్డి, రాజు (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

# అద్వాన్నంగా రాయచూర్ అంతర్ రాష్ట్ర రహదారి

- పడితే గాని.. పట్టించుకోరా..
- అద్వాన్నంగా రాయచూర్ అంతర్ రాష్ట్ర రహదారి..
- రోడ్డుపై ప్రమాదకరంగా గోతులు..



**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 1 :** మహబూబ్ నగర్ – దేవరకద్ర మార్గమధ్యలోని రాయచూర్ అంతరాష్ట్ర రహదారి ప్రమాద భరితంగా మారింది. ఆయన పట్టించుకునే నాథుడే కరుమయ్యారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను కలిపే అంతరాష్ట్ర రహదారి ఇది. అయితే ఈ రహదారిపై ఎక్కడపడితే అక్కడ అడుగు ఒక గోతి ఉంది. దీంతో ప్రయాణికుల రాకపోకలకు ఇది పెద్ద అడ్డంకిగా మారింది.ఏ కొంచెం వర్షం వచ్చినా చాలు గోతుల్లో నీరు నిల్వ ఉంటుంది. దీంతో వాహనదారులకు రోడ్డుపై గోతులున్న విషయం తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ రహదారి గుండా ప్రతిరోజు కొన్ని వందల వాహనాలు వెళుతుంటాయి. దేవరకద్ర సమీపంలోని చౌదర్ పల్లి స్టేజి వద్ద రాయచూరు అంతరాష్ట్ర రహదారిపై ప్రమాద భరితంగా రెండు గోతులు ఏర్పడ్డాయి. అయినా ఈ గోతులను ఎవరు కూడా పూడ్చే పాపాన పోలేదు. సంబంధిత అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో ప్రతిరోజు ఆ గోతులు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలు జరుగుతున్న విషయం చూసిన ఆ పక్కనే ఉన్న దుకాణదారులు గోతుల వద్ద ప్రమాద సూచికంగా చెట్ల కొమ్మలను తెచ్చి గోతులకు అడ్డుగా పెట్టారు. అలాగే కన్నయ్య వ్యవసాయ బావి సమీపంలో ఉన్న అంతరాష్ట్ర రహదారిపై కూడా గోతులు ఏర్పడ్డాయి. అక్కడ కూడా అదే పరిస్థితి. అంతేకాకుండా దేవరకద్ర నుండి మహబూబ్ నగర్ వరకు రోడ్డుపై అక్కడక్కడ ప్రమాదపరితంగా లోతైన గోతులున్నాయి. ఇవి కూడా ప్రమాద ఘటికలు మోగిస్తున్నాయి. ఈ గోత్ర వద్ద కూడా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రాయచూర్ అంతరాష్ట్ర రహదారిపై ప్రమాద భరితంగా ఉన్న గోతులను వెంటనే పూడ్చాలని వాహనదారులు, ప్రయాణికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# రావిరాల పెద్దచెరువును సందర్శించిన పాశం.నరసింహారావు





- రావిరాల పెద్దచెరువును సందర్శించిన... పాశం.నరసింహారావు
- సూరంగుట్ట ఎల్లమ్మ తల్లి దేవాలయం రహదారి బంద్
- రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహ రావు

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 1:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల పెద్ద చెరువును సందర్శించిన రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు... అనంతరం పాశం నరసింహారావు మాట్లాడుతూ... రావిరాల గ్రామంలో పెద్ద చెరువు అలుగు వెళ్లడంతో.. అలుగు నుండి బయటికి వచ్చే సమయంలో చెత్త ఉండడంతో.. చాలా ఇబ్బందులకు.. గురవుతున్నారని తెలియజేశారు సూరంగుట ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లే దారి పూర్తిగా బందు చేయడం జరిగిందని. నా వంతు సహాయంగా.. మత్స్యకారుల రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ దృష్టికి తీసుకెళ్తానని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రెటరీ పాశం నరసింహారావు తెలియజేశారు ముఖ్య నాయకులు చెరువుని సందర్శించడం జరిగింది.. పాండురంగారెడ్డి, గోనెమోని బాలరాజ్, గుంటి వెంకటేష్, గడ్డం బాలేష్, గడ్డం యాదయ్య, పాశం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, కార్యకర్తలు చెరువుని సందర్శించడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
2 అక్టోబర్ 2025


# ప్రతి ఇంటికి ప్రగతి సంక్షేమమే లక్ష్యంగా పాలన

- నూతలపాడులో రూ.1.80 లక్షల సి సి రోడ్లకు ప్రారంభోత్సవ శంకుస్థాపన
- రూ.4 కోట్లతో నిర్మించిన టిటిడి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం
- నూతన జిఎస్టి సంస్కరణ పోస్టర్ ఆవిష్కరణ
- మంత్రి కొలుసు, ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ( పర్చూరు) :** ప్రతి ఇంటికి ప్రగతి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఏపీ పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం పర్చూరు మండలం నూతలపాడు లో విస్తృతంగా పర్యటించారు.నూతలపాడు తెలగపాలెం గ్రామాల్లో రూ.1.80 కోట్ల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 70 గ్రూపులకు రూ.2.50 కోట్ల బ్యాంకు రుణాలను పొదుపు సంఘాల మహిళలకు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా 20 మంది విభిన్న ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. మరో ఐదుగురికి రూ.2.50 లక్షల విలువచేసే ట్రైసైకిళ్ళను మంత్రి, శాసనసభ్యుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం నూతలపాడులో రూ.నాలుగు కోట్లతో నిర్మించిన టిటిడి కళ్యాణ మండపాన్ని మంత్రి, శాసనసభ్యులు కలిసి ప్రారంభించారు.వస్తు సేవా పన్ను తగ్గింపుతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, తద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని మంత్రి పార్థసారథి చెప్పారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. వస్తు సేవా పన్ను తగ్గింపుతో ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి కుటుంబానికి నిత్యవసర వస్తువుల కొనుగోలులో రూ.15 వేలు మిగులుదల ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.8 వేల కోట్లు నష్టం వస్తున్నప్పటికీ ప్రజా ప్రయోజనం కొరకు అమలు చేస్తుందన్నారు. దేశమంతా ఒకే పన్ను విధానం అమలు జరుగుతోందన్నారు. ప్రతిరోజు ప్రతి ఇంటికి అవసరమయ్యే పాలపై 12 శాతం పన్ను తగ్గిందని, నెయ్యికి 18 శాతం పన్ను ఉండగా, కేవలం ఐదు శాతం తగ్గుతుందన్నారు. ట్రాక్టర్ల కొనుగోలులో రూ.40 వేలు తగ్గిందని, కూటమితో ప్రజలు ఎంతో మేలు పొందుతున్నారని వివరించారు. పన్ను తగ్గిపోయింది. ప్రజలకు మోసం జరగకుండా ఇంటింటా అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రజలకు మోసం జరగకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పన్ను తగ్గించకపోతే వ్యాపారులను ప్రశ్నించాలని సూచించారు. పన్ను తగ్గింపుతో పెట్టుబడులు వస్తున్నాయి, బహుళ జాతి కంపెనీల రాకతో ప్రజల ఆదాయం జరుగుతుంది. ప్రజల కొనుగోలు శక్తి మెరుగు పడుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు విరివిగా ఉంటాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.పదివేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 4.4 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. 2009 నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కొనసాగితే రాజధాని అమరావతి నిర్మాణం పూర్తయ్యేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత లబ్ధి జరిగి ఉండేదన్నారు.పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని మంత్రి పార్థసారథి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి ఏడాదిలో రూ.33 వేల కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. చదువుకు ప్రోత్సాహంతో పాటు యువత భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. ఇప్పటికే 16 వేల డీఎస్సీ ఉద్యోగాలు భర్తీ చేయగా, మరో 23 వేల ఉద్యోగాలు వివిధ శాఖల్లో భర్తీ చేసినట్లు వివరించారు. శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం పేదలకు చేయూ తనిస్తున్నామన్నారు. ఏడాదిలో 8 కోట్ల మంది ఉచిత బస్సు విధానాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. హామీలను పక్కాగా అమలు చేస్తున్న విషయాలను ఆయన వివరించారు. ధాన్యం కొనుగోలులో 48 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లించడం కూటమి ప్రభుత్వం ప్రత్యేకత అని చెప్పారు.

### అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన : ఎమ్మెల్యే ఏలూరి

ఇచ్చిన మాట నిలబెట్టుకుని, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పథకం నిధులు రూ.1.80 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. మరో రూ.85 లక్షలతో ఆర్ అండ్ బి రహదారుల మరమ్మతులు చేపడుతున్నామన్నారు. ఎన్.ఎస్.పి. కాల్వల మరమ్మతు పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. 20 మిలియన్ కేజీల నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేశామన్నారు. అదనంగా మరో 20 మిలియన్ల పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని కోరారు. పొగాకు కొనుగోలుకు రూ.270 కోట్లను ప్రభుత్వం కేటాయించగా, ఇప్పటివరకు కేవలం రూ.130 కోట్లు మాత్రమే ఖర్చయిందన్నారు. మిగిలిన పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసేలా అనుమతులు ఇవ్వడానికి సీఎం చంద్రబాబు దృష్టికి జిల్లా ఇంచార్జ్ మంత్రి తీసుకువెళ్లాలని కోరారు. పొగాకు రైతులను ఆదుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పి.గ్లోరియా, ఉప కలెక్టర్ డి ఆర్ డి ఏ పి డి లవన్న, డ్వామా పిడి విజయలక్ష్మి, ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజు వెంకట్రావు , తెలుగుదేశం పార్టీ నాయకులు విన్నకోట రవి,సతీష్, శ్రీ హరి, కోటేశ్వరరావు, శంషుద్దీన్, నాయుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య

**నేటి సాక్షి:పాములపాడు అక్టోబర్ 01 :** ఈరోజు పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులతో కలిసి పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి, నగదును పంపిణీ చేయడం జరిగింది అనంతరం జీఎస్టీ తగ్గించడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరిగింది. అదేవిధంగా గ్రామ సచివాలయం నందు నిర్వహించిన గ్రామసభలో కొత్త రేషన్, స్మార్ట్ కార్డులను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ & మండల కన్వీనర్- మాంద్ర. సురేంద్రనాథ్ రెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, ఆత్మకూరు రూలర్ సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, తహసిల్దార్- జి. సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, వెలుగు ఏపిఎం- ఏ. ఉమామహేశ్వరి, గ్రామ నాయకులు హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్- జి.రవీంద్ర రెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల.నాగరాజు, ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సి.గోవిందు, తెలుగు యువత మండల అధ్యక్షుడు-షేక్.కరీం బాష, హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, పోలీస్ సిబ్బంది, మరియు మండల కూటమి నాయకులు, బిజెపి జిల్లా నాయకుడు చల్లా.దామోదర్ రెడ్డి, టిడిపి నాయకులు బోనపల్లె. వినయ్, నాగేశ్వర్ నాయక్, ఎన్.స్వాములు, శివ శంకర్ స్వామి, సేనా రెడ్డి, ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# జిన్నారంలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలు





- ఉత్సాహంగా పాల్గొన్న జిన్నారంసంఘ్ సభ్యులు

**నేటి సాక్షి (జిన్నారం) :** వ్యక్తి పరివర్తనే చెందితేనే సమాజం పరివర్తన చెందుతుందని, వ్యక్తి పరివర్తన పరిశ్రమే ఆర్ ఎస్ ఎస్ అని ఆర్ ఎస్ ఎస్ సంగారెడ్డి జిల్లా ప్రముఖ వ్యక్త నర్సింలు అన్నారు. జిన్నారం లో హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్ ఎస్ ఎస్ సంస్థ స్థాపించి నేటికి వంద సంవత్సరాలు పూర్తవుతున్నాయని తెలిపారు. సంస్థ స్థాపించిన నాటి నుండి నేటి వరకు సమాజ పరివర్తనకు, అదేవిధంగా దేశ సేవలో ముందుంటుందని తెలిపారు. భారత మాత ముద్దు బిడ్డలైన మనం భారత జాతి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వ్యక్తి పరివర్తన నుండి కుటుంబ పరివర్తనం, కుటుంబ పరివర్తనం నుండి సమాజ పరివర్తన, సమాజ పరివర్తన నుండి భారత జాతి పరివర్తనం చెందుతుందని తెలిపారు.అనంతరం ముఖ్య అతిథిలు మండల హిందూ జాగరణ సమితి అధ్యక్షులు ఆనంద్ చారి, వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ కరుణసాగర్ రెడ్డి లు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి ప్రధాన కార్యదర్శి టెంట్ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు బ్రహ్మేందర్ లు సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు, పోలీసులకు విజయదశమి శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** బాపట్ల జిల్లా ప్రజలందరికీ, పోలీసు అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు బుధవారం జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి, జిల్లా ప్రజల జీవితాల్లో శాంతి, సుఖ సంతోషాలు, విజయాలను చేకూర్చాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి దసరా పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. దసరా వేడుకల నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉత్సవాలు జరుగుతున్న దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయాలు, ఇతర ముఖ్య ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తుగా నిఘా చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ప్రాంతాన్ని డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

# అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు"



**నేటి సాక్షి,కుత్బుల్లాపూర్ అక్టోబర్ :** బతుకమ్మ పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ మండపం వద్ద శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన 132 జీడిమెట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి పద్మ ప్రతాప్ గౌడ్ అధిక సంఖ్యలో విచ్చేసిన మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీమతి పద్మా ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలను తెలియజేశారు.అన్ని కులాల వారు, పెద్ద, చిన్న అందరూ కలిసి జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేద మధ్య తరగతి ప్రజలకు వరం

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు,ప్రజలు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా(కర్లపాలెం) :** పేద మధ్యతరగతి లకు ప్రజలకు పై భారం తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం సంతోషదాయకమని మాడా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో జిఎస్టి తగ్గింపుపై అవగాహన ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు వల్ల ముఖ్యంగా వ్యవసాయ పనిముట్లు, ద్విచక్ర వాహనాలు,కార్లు మొదలైన వస్తువుల ధరలు తగ్గి పేద ,మధ్య తరగతి ప్రజలకు భారం తగ్గుతుందన్నారు. తదుపరి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,గరిగంటి శ్రీనివాసరావు, మద్రి భవన్నారాయన,ఐటీడీపి మండల అధ్యక్షులు వై సురేష్,బీసాబత్తుని నాగఅంజనేయులు,రాజశేఖర్,భవాని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి:** బాపట్ల జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ తెలిపారు. ఓర్పు, సహనం, నిజాయితీతో జీవిస్తే ఎప్పటికైనా విజయం వరిస్తుందని విజయదశమి పండుగ అంతరార్థమని, ప్రజలందరూ విజయదశమి స్ఫూర్తితో తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆ దుర్గామాత కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండగ జరుపుకోవాలని విన్నకోట సురేష్ ఆకాంక్షించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# నేటి సాక్షి ఎఫెక్ట్

**వార్త కి స్పందించిన అధికారులు**

**.పి జి ఆర్ ఎస్ లో ఇచ్చిన అర్జీ మేరకు స్పందించిన పంచాయతీరాజ్ శాఖ..**



**నేటి సాక్షి:పాములపాడు అక్టోబర్ 01 :** నేటి సాక్షి దినపత్రిక లో ప్రచురించిన వార్త కి స్పందించిన అధికారులు, పి జి ఆర్ ఎస్ లో సీసీ రోడ్డుపై ఇచ్చిన అర్జీ మేరకు స్పందించిన పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు అని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 12 వ తారీకు పాములపాడు మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో జరిగిన పి జి ఆర్ ఎస్ లో మిట్ట కందల తారు రోడ్డును మొదులుకొని కస్తూర్బా గాంధీ పాఠశాల మీదుగా ఏపీ మోడల్ స్కూల్ వరకు రోడ్డు నిర్మించి పిల్లలను ప్రమాదాల నుండి కాపాడాలని గౌరవ శాసనసభ్యులు గిత్త జయసూర్య . వినతిపత్రం ఇవ్వగా పంచాయతీరాజ్ శాఖ డిఈఈ రామ్మోహన్ , స్పందించి దాదాపుగా 250 మీటర్లు ఉన్నదని మొత్తం 8 . లక్షలు ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఈ రోడ్డును ఎన్ఆర్ఈజీఎస్ లో 2025 2026 ఆర్థిక సంవత్సరం నిధుల క్రింద ప్రతిపాదిస్తున్నామని పరిపాలన అనుమతులు మరియు ఆమోదం పొందిన వెంటనే సిసి రోడ్డును నిర్మిస్తామని డి ఈ గారు హామీ ఇవ్వడం జరిగిందని. అందుకు పంచాయతీరాజ్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.

## జల లింగేశ్వర ఆలయంను దర్శించిన శక్తిపీఠం స్వామీజీ



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 1 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ్య శ్రీ డా శ్రీశ్రీ స్వామి శాంతానంద పురోహిత్ గారు నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని జల లింగేశ్వర దేవాలయమును దర్శించి భక్తులను ఆశీర్వదించారు తదుపరి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తిలో గులాబీ పరుగు ఆశించే అవకాశం గుర్తించాం

**ఏఓ రామడుగు వాణి..**



**నేటి సాక్షి పాలేరు ,అక్టోబర్ 01:** కూసుమంచి మండలం కోక్యతండా గ్రామంలో బుధవారం ప్రత్తి చేలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున, పురుగు ఉధృతిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు పెట్టి, తొలి దశలో 1500 పిపియం వేప నూనె 5 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని , పురుగు ఉధృతి ఎక్కువయితే ప్రొఫెనోఫోస్ 2 మి.లి లేదా క్వినల్ఫాస్ 2 మి.లి లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు.ప్రత్తిలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే, కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాం 1 గ్రా ప్లాంటోమైసిన్ లేదా పోషమేసిన్ లేదా స్ట్రేప్టోసైక్లిన్, 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అనంతరం పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఉంటా -ఊటు మహేందర్

- **నిరుపేద కుటుంబానికి 50 బస్తాల సిమెంట్..**
- **బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 1:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ముచ్చర్ల గ్రామంలో... బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ...ముచ్చర్ల గ్రామపంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాను. ఊటు మహేందర్ ముచ్చర్ల గ్రామస్తుడు నిరుపేద కమ్మరి వెంకటేష్ , ఊటు మహేందర్ నీ కలిసి తన ఆర్థిక సమస్యను తెలియజేశారు.సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన 50 బస్తాల సిమెంట్ 20,000 వేల రూపాయాలతో ఇప్పించారు. ప్రస్తుతం నడుస్తున్న ఇంటి నిర్మాణానికి మరియు కొన్ని రోజుల్లో వేసె ఇంటి స్లాబ్ కి సహాయం చేశారు. ఈ సందర్భంగా ఊటు మహేందర్ మాట్లాడుతూ ముచ్చర్ల (ఉట్లపల్లి) గ్రామపంచాయతీ ప్రజలకు యువతకు విద్యార్థులకు అందుబాటులో ఉంటానని పేద ప్రజలకు ఏ అవసరం వచ్చిన తాను ముందుంటానని 16 సంవత్సరాలుగా ముచ్చర్లగ్రామ పంచాయతీకి గ్రామంలో దేవాలయాలు పాఠశాలలు పేద ప్రజలకు కావలసిన ఆర్థికమైన విషయాలు మరియు అనేక పనులు తన వంతు కృషి చేస్తున్నా అని ఏ అవసరం ఎవరికి వచ్చినా తన ముందుంటానని ముచ్చర్ల గ్రామపంచాయతీ అభివృద్ధి తను ఆశయమని తెలియజేశారు... ఊటు మహేందర్ బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్

# వైభవోపేతం.. కల్యాణ వెంకన్న రథోత్సవం..!



**కల్కి అవతారంలో అశ్వవాహనంపై విహారం**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవ రోజైన బుధవారం ఉదయం రథోత్సవం వైభవోపేతంగా సాగింది. ఆలయం వద్దనున్న అలంకార మండపం వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను రథంపై కొలువుదీర్చారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేసి రథోత్సవాన్ని నిర్వహించారు. బ్రహ్మరథంపై కొలువుదీరిన బ్రహ్మాండ నాయకున్ని దర్శించేందుకు భక్తులు తరలివచ్చారు. వేద పాఠశాలల పిల్లలు, భక్తులు రథాన్ని ముందుకు లాగి గ్రామంలో స్వామి, అమ్మవార్లను ఊరేగించారు. భక్తుల గోవింద నామ స్మరణలతో శ్రీవారి బ్రహ్మరథం ముందుకు కదిలింది. గ్రామ పురవీధుల్లో రథంపై విహరిస్తున్న స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు ఉప్పు, మిరియాలు రథంపై చల్లి కర్పూర హారతులతో తమ భక్తిని చాటుకున్నారు. రథోత్సవంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు స్వామి వారు ఆశీనులైన బ్రహ్మరథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవంలో ముందుగా నడచి వెళుతున్న వేద పండితుల మంత్రాలు అందరినీ అలరించాయి. రథోత్సవం ముగిసిన తరువాత ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి స్నపన తిరుమంజన సేవ శాస్త్రోక్తంగా సాగింది.

**అశ్వవాహనంపై కల్కి అవతారం**

బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి అశ్వవాహనంపై శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి కల్కి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వవాహనంపై ఊరేగుతున్న స్వామిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కల్కి అవతారంలో భక్తులను పాప విముక్తులను చేసి మోక్షం కలిగించేలా స్వామి వారు వదర హస్తంతో దీవెనలు అందించారు. కల్కి అవతారంలో అశ్వంపై విహరిస్తున్న స్వామికి భక్తులు కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు స్వామి, అమ్మవార్ల ఊంజల సేవ భక్తులకు కనువిందు కలిగించింది. అశ్వవాహన సేవలు చెవిరెడ్డి కుటుంబీకులతో పాటు గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

**అలరించిన కోలాటాలు, భజన బృందాలు**

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవంతో పాటు అశ్వవాహన సేవల్లో కళాకారులు, భజన బృందాలు భక్తులను ఎంతో అలరించాయి. వాహన సేవల్లో వృషభాలు ముందు నడుస్తుండగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# డ్రోన్ శిక్షణ పొందండి..భవిష్యత్తు మీదే

- **ఇంకొల్లులో డ్రోన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం**
- **రూ 1.10 కోట్ల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం**
- **రూ.1 68 కోట్ల సీసీ రోడ్లు డ్రైన్లు శంకుస్థాపన**
- **ట్రాక్టర్ పై జిఎస్టి అవగాహన ర్యాలీ**
- **విస్తృతంగా ప్రకటించిన ఎమ్మెల్యే ఏలూరి**




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** రానున్న రోజుల్లో భవిష్యత్తు డ్రోన్ పై ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్కరు డ్రోన్ శిక్షణ పొందాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.బుధవారం ఇంకొల్లు మండల కేంద్రంలో మారుతి ఐటిఐ కాలేజీలో డ్రోన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. తొలుత ఇంకొల్లులో ఎమ్మెల్యే ఏలూరి కి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఇంకొల్లులో రూ.1.10 కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అనంతరం రూ.1.68 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు . అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతన జీఎస్టీ సంస్కరణలతో ట్రాక్టర్ల ధరలు తగ్గింపు సందర్భంగా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఇంకొల్లు పట్టణంలో ట్రాక్టర్ నడిపారు.అనంతరం ఇంకొల్లు లో డ్రోన్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇంకొల్లు డ్రోన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం ప్రతి పరిశ్రమకు మానవ వనరుల కొరత ఉందన్నారు. డ్రోన్ శిక్షణ పొందాలంటే గతంలో విజయవాడ హైదరాబాదు వంటి నగరాలకు వెళ్ళవలసి వచ్చేది. కానీ ఇప్పుడు ఇంకొల్లులోనే ఆ అరుదైన అవకాశం లభించిందన్నారు.ఈ ప్రాంతంలో డ్రోన్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం, ఇక్కడ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే మంచి ఆలోచన కలిగిన వ్యక్తి శ్రీనివాస రావు అని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.విద్యార్థులు చిన్న ఉద్యోగం అయిన అందులో పని నేర్చుకుంటే మంచి అనుభవం సంపాదిస్తారని, చిన్న అవకాశలను కూడా వదులుకోవద్దని ఎమ్మెల్యే ఏలూరి విద్యార్థులకు సూచించారు.డ్రోన్ వినియోగం పెరుగుదల భారతదేశంలో ప్రధానంగా వ్యవసాయ, పారిశ్రామిక, భద్రతా రంగాల్లో డ్రోన్ల వినియోగం వేగంగా పెరుగుతోందన్నారు.రైతులకు కార్మికులు అందుబాటులో లేకపోవడం వల్ల మానవ వనరుల కొరతను అధిగమించటానికి వ్యవసాయ రంగంలో డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. శిక్షణ పొందిన యువతకు ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ అవకాశాలకు లభిస్తాయన్నారు. డ్రోన్ శిక్షణ కేంద్రాలు అనేకం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో విస్తరిస్తున్నాయన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ

- **వేంపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ**



**నేటి సాక్షి పాములపాడు అక్టోబర్ 01 :**పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పాల్గొని, సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి చెంచు,గిరిజన గుడాలలో, మరియు ఇతర కాలనీలలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నగదు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఉదయం ఎర్రగూడూరు గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త. జయసూర్య తో పాటు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్- వై.దానమయ్య, వార్డు మెంబర్లు నెత్తికోప్పుల.జోసెఫ్, మైల. జయమ్మ, బోనపల్లె. ఆనందమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
2 అక్టోబర్ 2025


# బతుకమ్మ చీరలు ఎక్కడ..?- మాజీ మంత్రి



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ లిపట్లోళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముడిమ్యాల్ వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ చేవెళ్ల మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు గారు హాజరయ్యారు.

### ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

"బతుకమ్మ పండుగ వస్తే కేసీఆర్ గారి పాలనలో ప్రతి ఇంటి ఆడపడుచుకు చీరలు అందేవి. కానీ ఈ రోజున్న రేవంత్ సర్కార్ మాత్రం 'ఆ చీర ఎవరు కట్టుకుంటారు దేనికి పనికొస్తుంది అని హేళన చేశారు మరి%ా% ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఆడపడుచుకు రెండేసి చీరలు ఇస్తామని వాగ్దానం చేసి ఎంగిలిపు బతుకమ్మ, సద్దుల బతుకమ్మలకైనా ఆ చీరలు ఎక్కడ..? ప్రతి ఆడపడుచుకి నాలుగు చీరలు కాంగ్రెస్ పార్టీ బాకీగా పెట్టిందని గుర్తుంచుకోవాలి" అని అన్నారు. అలాగే, "ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటినీ నెరవేర్చలేని అసమర్థ రేవంత్ సర్కార్ ఇప్పుడు కొత్త రాగం పాడుతున్నారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలు చేస్తానంటున్నారు. కానీ ఇప్పటివరకు ఎంతమంది మహిళలు కోటీశ్వరులయ్యారు? ఎంతమందిని కోటీశ్వరాళ్లను చేశారు?" అని ప్రశ్నించారు. అబద్ధాల హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజల్ని మభ్యపెట్టి మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు కాబట్టి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను గడప గడపకు వెళ్లి బహిర్గతం చేయాలని, 'కాంగ్రెస్ బాకీ కార్డు' ద్వారా ప్రజలకు బాకీలు వివరించి చెప్పాలని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కచ్చితంగా విజయ దంకా మోగించబోతున్నామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేశమల్ల ఆంజనేయులు,నారాయణ, కర్నె శివ ప్రసాద్,వంగా శ్రీధర్ రెడ్డి,అబ్దుల్ ఘని, హనుమంత్ రెడ్డి,శేఖర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, శేరీ రాజు, శేరి దర్శన్, కసిరే వెంకటేష్,ప్రభాకర్ రెడ్డి, బ్యాగరి సుదర్శన్,విఘ్నేష్ గౌడ్,తోట చంద్రశేఖర్,తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపోందిస్తాయి

### జగిత్యాల టౌన్ సీ ఐ కరుణాకర్

**నేటి సాక్షి (పూరేళ్ళ బాపు )జగిత్యాల టౌన్** :జగిత్యాల (అక్టోబర్ 1):క్రీడలు స్నేహభావాన్ని పెంపోందిస్తాయని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ అన్నారు .జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సెప్టెంబర్ 21 నుండి జరుగుతున్న జగిత్యాల ప్రీమియర్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ బుధవారం జరుగగా, జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ పి.కరుణాకర్ టాస్ వేసి మ్యాచ్ను ప్రారంభించారు. హెూరాహెూరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన దర్పణ్ టీం 80 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన స్ట్రీట్ బాయ్స్ టీం 9.4 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించి మ్యాచ్లో విజయం సాధించింది. విన్నర్, రన్నర్ టీంలకు కాంగ్రెస్ నాయకులు ఆడువాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్, వ్యాపార వేత్త కొండా లక్ష్మణ్ లు టీం స్పాన్సర్స్ ట్రోఫీలు అందించారు. టోర్నమెంట్లో గణేష్కు బెస్ట్ బ్యాట్స్మెన్ ట్రోఫీ, గుగ్గిళ్ల శ్రీనుకు బెస్ట్ బౌలర్ గా ట్రోఫీని, టోర్నమెంట్ మూడవస్థానంలో



నిలిచిన సఫారీ స్ట్రైకర్స్, నాలగవ స్థానంలో నిలిచిన సన్ రైజర్స్ జగిత్యాల టీంలకు ట్రోఫీలను అందించారు. అనంతరం సీఐ కరుణాకర్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. యాంటీ డ్రగ్స్ పేరిట జగిత్యాల ప్రీమియర్ క్రికెట్ లీగ్ నిర్వహించిన యాకుబ్ సోని, అబ్దుల్ హఫీజ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్లో పాల్గొన్న క్రికెట్ టీముల స్పాన్సర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



- రాయికల్ మండల్ తాజా మాజీ జడ్పిటిసి జాదవ్ అశ్విని
- చిన్నారులు ఉల్లాసంగా బతుకమ్మ లో పాల్గొన్నారు

**నేటి సాక్షి, రాయికల్ :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు దర్పణంగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం మహిళలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకు న్నారు. రంగురంగుల బతుకమ్మలతో మహిళలంతా చెరువుల వద్ద ఒకే చోట చేరి బతుకమ్మ పాటలతో చిన్నా పెద్దా అని తేడా లేకుండా ఉత్సాహంగా గడిపి ఆడిపాడారు. ఎంగిలిపూలతో మొదలైన పూల పండుగ సద్దుల బతుకమ్మతో ముగిసింది. తీరొక్క పూలతో బతుక మ్మలను సుందరంగా తీర్చిదిద్దారు. బతుకమ్మలపై గౌరమ్మ లను ప్రతిష్టించి పూజలు చేశారు. తీరొక్క పువ్వులతో లొగిళ్లు పూల వనాలుగా మారగా ఉయ్యాల పాటలతో ఊరంతా మార్మోగింది. తమ కష్టాలు తీరేలా చూడు తల్లీ అంటూ ఆ గౌరమ్మను వేడుకున్నారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకలకు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ సెక్రెటరీ గీతా రాణి చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

- అల్లరి చేస్తే కఠిన చర్యలు తప్పవు..
- చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు..

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** రుద్రంగి మండలంతో పాటు మానాల గ్రామ ప్రజలందరూ దసరా ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, రుద్రంగి ఎస్సై బి.శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం మానాల గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గురువారం దసరా సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

### సాంస్కృతిక పండుగ - సామాజిక ఐక్యత

పండుగలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని గుర్తుచేసిన సీఐ, వేడుకల సమయంలో గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. 'పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటారు. కానీ ప్రజల సహకారం ఉంటే పండుగలు మరింత సాఫీగా సాగుతాయి' అని ఆయన స్పష్టం చేశారు.

### ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



ప్రస్తుతం స్థానిక ఎన్నికల దృష్ట్యా కోడ్ అమల్లో ఉందని, ఈ నేపథ్యంలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు చేయొద్దని హెచ్చరించారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడం నిషేధమని, వాట్సాప్ గ్రూపుల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టులు పెట్టరాదని సీఐ చెప్పారు.

### మద్యం సేవిస్తే జైలు తప్పదు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. ప్రజలందరూ సహకరించి దసరా పండుగను శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలని పోలీసు అధికారులు కోరారు.

# ఘనంగా దుర్గామాతకు పూజలు

### జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహణ...

ఆర్ ఐ నరసింహ....



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 1 :** విజయదశమి పండగను పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నరసింహ ఆయుధ పూజ, శివశంకర్ వాహన పూజా కార్యక్రమనీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ... విజయదశమి పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారన్నారు. చెడును పారద్రోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండగను జరుపుకోవాలని తమ అనుకున్న పనులు విజయవంతం అవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీరియాజ్ హుల్ హక్, లు శ్వేత, శిరీష, కృష్ణ చైతన్య, లు, అర్ముడు రిజర్వు పోలీసులు మొదలగు వారు పాల్గొన్నారు.

# జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ, వాహన పూజలు



**నేటి సాక్షి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అయ్యుధ పూజ, వాహన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వి. నర్సింహా రావు, ఎస్సైలు సందీప్, నాయక్ లతో పాటు ఏఎస్సై కిష్టయ్య ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అంతా పాల్గొన్నారు. పురోహితునిగా శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖకు సేవా చిహ్నాలైన వాహనాలు, పనిముట్లు, ఆయుధాలకు పూజలు చేయడం ద్వారా శ్రేయస్సు, విజయాలు, భద్రత కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సీఐ వి. నర్సింహా రావు మాట్లాడుతూ "ప్రజా రక్షణ కోసం వాడే వాహనాలు, సామాగ్రి కూడా దైవస్వరూపంగా భావిస్తూ... దసరా సందర్భంగా వాటిని పూజించడం ఒక శుభసూచకం" అని పేర్కొన్నారు. అందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు

### భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని గోసంరక్షణ శాలలో సూరావారిపల్లి పల్లిలో శరన్నదసరా ఉత్సవాలు ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది దసరా ఉత్సవాలను పురస్కరించుకుని 10వ రోజు సందర్భంగా అమ్మవారు మహిషాసుర మర్దినిఅవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధైర్యం, శక్తి ,విజయాలకు ప్రతీక అయిన దుర్గామాతను దర్శించిన భక్తులందరూ అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని ఆస్వాదిస్తున్నారు నంతరం ఆలయ అర్చకులు ధూని పూజ అజ్ఞానాంధకార నిర్మూలన గోపూజ – గోమాతకు అర్చన, నైవేద్యం సమర్పించారు అమ్మవారికి మహామంగళహారతి –దుర్గామాత కరుణా కటాక్షాల కోసం ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భజనలు, కోలాటాలు శక్తి, భక్తి నింపిన గానాలతో భక్తులను అలరించాయి అనంతరం అన్నప్రసాదం – వందలాది భక్తులకు సమర్పించారు తొమ్మిది రోజులపాటు సాగిన దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధ, ఆధ్యాత్మిక వైభవం, సేవా కార్యక్రమాలతో వైభవంగా జరిగింది

# జగిత్యాల జిల్లా కు కేంద్రియ విద్యాలయం మంజూరు




**నేటి సాక్షి జగిత్యాల (పూరేళ్ళ బాపు ) :**జగిత్యాల (అక్టోబర్ 1): జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామం లో కేంద్ర ప్రభుత్వం నూతన కేంద్రియ విద్యాలయాన్ని మంజూరు చేసింది. ఇప్పటికే రాష్ట్రానికి 35 కేంద్రియ విద్యాలయాలు, 794 పి ఎం – శ్రి స్కూల్స్ కేటాయించడంతో పాటు రూ. 2 వేల కోట్ల సమగ్ర శిక్షా నిధులను అందించి విద్యా రంగాన్ని బలపరుస్తుందని అధికారులు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా లోని మారుమూల ప్రాంతాల్లోను నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో ఈ విద్యాలయం కీలకం కానుంది.

# మానాలలో దుర్గామాత అమ్మవారికి ఘనంగా బోనాలు



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో దుర్గామాత అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారు. బుధవారం గాంధీవాడ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతకు గ్రామస్తులు మహిళలు అందరూ కలిసి ఇంటింటే బోనం సమర్పించారు. అనంతరం బోనాలు ప్రధాన వీధుల గుండా ఆటపాటలతో తిరుగుతూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు మాట్లాడుతూ.. అమ్మవారి దయతో పాడిపంటలు మంచిగా పండాలని, గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు స్వాములు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**నేటి సాక్షి జగిత్యాల (పూరేళ్ళ బాపు ) :** జగిత్యాల (అక్టోబర్ 1):జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 1 :**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పెద్దరాజమూర్ లో బుధవారం రాత్రి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామంలో బతుకమ్మ సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా బతుకమ్మ సంబరాలను సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు బతుకమ్మలతో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయిలాపూర్‌లో విజయదశమి వేడుకలు

- శివాజీ మహారాజ్ విగ్రహానికి ఆయుధపూజ
- భవాని మాత స్వాములు నినాదాలతో ఉత్సాహం
- వీర శివాజీకి ఘన నివాళులు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ముందస్తు విజయదశమి వేడుకల సందర్భంగా కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో బుధవారం దుర్గా భవాని మాత స్వాములు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాత స్వాములు 'జై భవాని – వీర శివాజీ' అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహం నింపారు. అనంతరం హిందూ హృదయ సామ్రాట్ వీర శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

## శివాజీ త్యాగ స్ఫూర్తి గుర్తు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు మాట్లాడుతూ 'హిందూ జాతి కోసం వీర శివాజీ ఖడ్గం భరతమాత విముక్తికి పనిచేసింది. ఆయన త్యాగం, వీరత్వం నేటికీ అందరికీ ఆదర్శం' అని కొనియాడారు.గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ నిమిషకవి నవీన్, అన్నెల సురేష్, లింగంపల్లి నవీన్, రాహుల్, శేఖర్, మధుసూదన్, రాజేష్ తదితరులు పాల్గొని వేడుకలకు విశేషంగా హాజరయ్యారు.

# రైల్వే స్టేషన్ సమస్యలపై అఖిలపక్ష నేతల వినతి



- కోరుట్ల రైల్వే స్టేషన్ సమస్యలపై అఖిలపక్ష నేతల వినతిపత్రం
- ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కోరిన అఖిలపక్ష నాయకులు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కె.సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

## మూసివేసిన రహదారి సమస్య

నేతలు మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాలుగా కోరుట్ల బస్ స్టేషన్ నుండి నేరుగా కల్లూరు రైల్వే బ్రిడ్జి మార్గం ద్వారా రైల్వే స్టేషన్ చేరుకునే రహదారి మూసివేయబడిన కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. ఈ రహదారిని ఐలాపూర్ రోడ్డు వరకు కొనసాగించి మళ్లీ ప్రారంభించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు.

## స్టేషన్ అభివృద్ధి అవసరం

రైల్వే స్టేషన్ వద్ద వాహనాల పార్కింగ్ స్థలాన్ని కేటాయించి, ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. స్టేషన్ ముందు భాగంలో రైల్వే నిర్మాణం కోసం నిల్వ చేసిన కంకర కుప్పలను వెనుక భాగానికి తరలించి, బల్లస్టు లోడింగ్ ట్రాక్‌ల నిర్మాణాన్ని కూడా వెనుక భాగంలో చేయాలని సూచించారు.

రైళ్ల ఆగింపుపై డిమాండ్

ప్రస్తుతం బొంబాయి, తిరుపతి, వరంగల్, విజయవాడ, నెల్లూరు, హైదరాబాద్ నగరాలకు వెళ్లే రైళ్లు, స్పెషల్ ట్రైన్లు కూడా కోరుట్ల స్టేషన్లో ఆగేలా రైల్వే అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నేత చెన్న విశ్వనాథం, సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్, ప్రజాసంఘాల నేత పేట భాస్కర్, సుతారి రాములు, ఎండి ముక్రం, చింత భూమేశ్వర్, కొంచెం శంకర్, ఎల్లా పోశాలు, టీఆర్ఎస్ నేతలు సయ్యద్ అన్వర్, భూపెల్లి నాగేష్, విద్యార్థి సంఘం నేత ఎండి సమీర్, గోడికే కిషన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు

## NSS ప్రోగ్రాం ఆఫీసర్ డి. మధు ఆధ్వర్యంలో




**నేటి సాక్షి ,చేర్యాల:** ప్రభుత్వ జూనియర్ కళాశాల చేర్యాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులతో NSS PO ( ప్రోగ్రాం ఆఫీసర్ ) డి. మధు ఆధ్వర్యంలో 25/09/2025 నుండి 1/10/2025 వరకు నిర్వహించిన ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎ.వెంకటేశ్వర్లు గారు బుధవారం నాడు ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎ. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఇలాంటి NSS ప్రత్యేక శిబిరం ద్వారా అనేక సమస్యల పట్ల అవగాహన పొంది నాయకత్వ లక్షణాలను నైపుణ్యాలను పొందవచ్చునని తెలిపారు. NSS ఆఫీసర్ మధు మాట్లాడుతూ 25/09/25 నుండి 1/10/25 వరకు 7 రోజుల పాటు రోజుకు ఒక కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మొదటి రెండు రోజులు MPUPS – నాగిరెడ్డిపల్లిలో శ్రమదానం, పచ్చదనం ,పరిశుభ్రత కార్యక్రమాన్ని చేశారు. 3వ రోజు :– హెల్త్ హాస్పిటల్ ద్వారా ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 4వ రోజు :– పల్లె ప్రకృతి వనంలో మరియు తెలంగాణ క్రీడ ప్రాంగణం యందు పరిశుభ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. 5వ రోజు :– గ్రామీణ ఆడపడుచులతలో కలసి పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. 6వ రోజు :– ప్రభుత్వ పథకాలపైనా మరియు మూఢనమ్మకాలపైన ప్రజలకు అవగాహన కల్పించే విధముగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు మరియు ర్యాలీ చేశారు. 01/సెప్టెంబర్/2025 – 7వ రోజు :– 7 రోజుల పాటు నిర్వహించిన ప్రభుత్వ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. చివరి రోజున ముగింపు కార్యక్రమాన్ని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెడ్ మాస్టర్ కనకయ్య , కళాశాల అధ్యాపకుడు శ్రీధర్ మరియు సెక్రటరీ రాధాకృష్ణ గారు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** అక్రమ గంజాయి కలిగి, మరియు సేవిస్తున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందితులను మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని టూ టౌన్ లో డిఎస్పీ రాజశేఖర్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాజశేఖర్ రాజు కేసు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు లోని అగ్రహారం కు చెందిన దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్, మరియు కనకాదండి హరిదత్త భరద్వాజ్ లు గంజాయి మరియు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ ప్రదేశాలలో గంజాయి ని కొనుక్కొని కలిసి త్రాగేవారు. ఆ విధంగానే దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్ ఇతను ఉక్రెయిన్ లో ఎంబిబిఎస్ చదివే క్రమంలోనే సిగరెట్లు, మద్యానికి మరియు మత్తుమందులకు అలవాటు పడినాడు. అదే క్రమంలో అతను ఇండియా కు వచ్చిన తరవాత కూడా తను పనిచేసే వివిధ ప్రదేశాలలో గంజాయిని సేవించేవాడు. అతను కొంత కాలం క్రితం మిర్యాలగూడ టౌన్ లో గల ఒక నర్సింగ్ హెూమ్ లో డాక్టర్ గా కూడా పని చేసినాడు. ప్రస్తుతం అతను మిర్యాలగూడ టౌన్ లోని డాక్టర్స్ కాలనీ లో నివాసం ఉంటూ, ఆన్ కాల్ మీద పని చేస్తున్నాడు. వారం క్రితం అతని సొంత ఊరు ఏలూరు కి వెళ్ళి అక్కడ తిరుగుతున్న సమయంలో ఏలూరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తి చిన్నచిన్న ప్యాకెట్లుగా గంజాయి అమ్ముతుండంతో అతని వద్ద సుమారు 250 గ్రాముల గంజాయిని 2000–/లకు కొనుక్కొని అందులో కొంత గంజాయిని త్రాగి, మిగిలిన గంజాయిని అతనితో పాటు మిర్యాలగూడ కు తీసుకొని వచ్చినాడు. ఇతను మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో కూడా కొందరు వ్యక్తుల వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసినాడు. ఆ తర్వాత అతని స్నేహితుడు అయిన హరిదత్త భరద్వాజ్ కు ఫోన్ చేసి రమ్మనగా అతడు మిర్యాలగూడ కు రావడంతో ఇద్దరు కలిసి మిర్యాలగూడ లోని బైపాస్ పక్కన నిర్మానుష్య ప్రదేశానికి వెళ్ళి అక్కడ గంజాయి తాగుదామని స్కూటి నెం.AP-39-EK–3201 గల దానిపై మిర్యాలగూడ బైపాస్ కి వెళ్ళుటకు ఆర్టిసి బస్ స్టాండ్ మీదుగా వెళు తుండగా, వీరిపై కేసు నమోదు చేసి, వీరికి గంజాయి సప్లై చేసిన వారి గురించి కూడా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేరస్తుల వివరాలు : 1 దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్ S/o. లేట్ రమణ కుమార్, వయస్సు: 33 సం.లు, కులం: బ్రహ్మిణ్, వృత్తి: డాక్టర్, R/o. ప్రస్తుతం డాక్టర్స్ కాలనీ, మిర్యాలగూడ టౌన్, N/o. ఇంటి నెం.4–12–1/1, అగ్రహారం, కెనాల్ రోడ్, ఏలూరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.2 కనకాదండి హరి దత్త భరద్వాజ్ S/o. ప్రభాకర్ రావు, వయస్సు: 29 సం.లు, కులం: బ్రహ్మిణ్, వృత్తి: TATA AIA Life insurance Employee,R/o. ఇంటి నెం.4–7–15, అగ్రహారం, కెనాల్ రోడ్, ఏలూరు, ఆంధ్ర ప్రదేశ్. సీజ్ చేసిన వివరాలు:1.110 గ్రాముల ఎండు గంజాయి.2.రెండు మొబైల్ ఫోన్లు.3.ఒక స్కూటి.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డిఎస్పీ కె. రాజశేఖర రాజు ఆధ్వర్యంలో ఇట్టి కేసును చేదించిన మిర్యాలగూడ టూ టౌన్ సిఐ జే. సోమనర్సయ్య, ఎస్ఐ. బి రాంబాబు మరియు ఏఎస్ఐ చంద్రయ్య, కానిస్టేబుల్స్ ఎండి. అక్బర్ పాషా, రామకృష్ణ, లక్ష్మయ్య, రాజశేఖర్ రాజు మరియు హెచ్.జి రామ్ జీ లను మిర్యాలగూడ డడిఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, గంజాయి ఎవరైనా సేవించినా, అమ్మినా మరియు రవాణా చేసినట్లైతే, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.